# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 5 అక్టోబర్ 2025 | 16 పేజీలు







## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు
# పటిష్ట కార్యాచరణ...

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో

వరంగల్ బ్యూరో ,4 అక్టోబర్, ప్రభాత వార్త జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వరంగల్జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.



## రావణాసుర వధ పేరుతో
# దోపిడి...?!!

### కార్యక్రమానికి 20 లక్షల కేటాయింపు...!!

### సదుపాయాలు కల్పించని మున్సిపాలిటీ !!

### మున్సిపాలిటీ అధికారుల ఇదో రకం దోపిడి...?

2లో

భూపాలపల్లి, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులు రావణాసుర వద పేరుతో దోపిడీకి పాల్పడ్డారు. ఈ కార్యక్రమానికి సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుందని కార్యాచరణ రూపొం దించి, అందులో నామమాత్రంగా ఖర్చు చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో దసరా, సద్దుల బతుకమ్మ పర్వదినా న్ని పురస్క రించుకొని అధికారులు సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా లు వేశారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 71 ప్రదేశాల్లో పట్టణ ప్రజలు సద్దు ల బతుకమ్మ ఆడుకోవడం కో సం భూమిని చదును చేయడం తో పాటు విద్యుత్ ఇతర అలంకరణ పనులను నామమాత్రంగా చేపట్టారు.






2లో

## కట్టె పుల్లలే కడుపు
# నింపుతున్నాయి...

కలకత్త కూలీలకు జీవనోపాదిని ఇస్తున్న దురషన చెట్లు

ప్రభాతవార్త- నర్సంపేట: ప్రకృతిలో అనేక రకాల చెట్లు మనకు దర్శనమిస్తుంటాయి. ప్రతి చెట్టు ఏదోరకం ఔషద గుణాన్ని కలిగి ఉండటం సహజం. ఇలాంటి వృక్షాలను నమ్ముకొని ముఖ్యంగా ఆదివాసీలతో పాటు అటవీ ప్రాంతంలో జీవనాన్ని కొనసాగించే వారు తమ నిత్య జీవన కృత్యాన్ని తీర్చుకుంటుంటారు. కొంత మంది అటవీ ఔషదాలను గ్రామాలకు తీసుకొచ్చి పలు రోగాలను నయం చేస్తామంటూ కల్లముందే రకరకాల మందులను తయారు చేసి విక్రయిస్తుంటారు. కాని రాష్ట్రం కాని రాష్ట్రం పశ్చిమబెంగాల్‌లోని కలకత్తా ప్రాంతానికి చెందిన కూలీలు నర్సంపేట ప్రాంతానికి వచ్చి రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లను ఎక్కి చిన్న చిన్న కొమ్మలను నరికి వాటిని పోగుచేయడం గత కొంత కాలంగా దర్శనమిస్తుంది.



## కోరుకున్న భక్తులకు కొంగుబంగారం
# శ్రీ వేట వెంకటేశ్వర స్వామి

నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

జంతుబలిచ్చి భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఇచ్చటి ఆనవాయితీ

నేటి నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు.

2లో

గార్ల, ప్రభాతవార్త: రాష్ట్ర నలుమూలల నుండి కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీ వేటవెంకటేశ్వర స్వామికి ఈనెల 5వతేది నుండి 12వ తేదీ వరకు వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా దేవాదాయ కార్యనిర్వహణ అధికారి గూడూరు సంజీవరెడ్డి తెలిపారు. గార్ల నుండి మూడు కిలోమీటర్ల దూరంలో మర్రిగూడెం గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి కి ప్రతిఏటా అశ్వయుజ మాసంలో వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట కార్యాచరణ...

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో ,4 అక్టోబర్, ప్రభాత వార్త** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వరంగల్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో 5 మండలాలు, రెండవ విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. ఎన్నికల శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, ఫర్నిచర్, ర్యాంప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడలు లేని పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో రూట్ మ్యాప్లు రూపొందించాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు అవసరమైన అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, వంటి ఉల్లంఘనలపై నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ఎవరైనా సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకూ భద్రతతో కూడిన వాతావరణంలో ఓటు వేసే అవకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టె పుల్లలే కడుపు నింపుతున్నాయి...

### కలకత్త కూలీలకు జీవనోపాదిని ఇస్తున్న దురషన చెట్లు

మొదటిపేజీ తరువాయి

చెట్ల క్రింద కట్టెపుల్లలను ఎందుకు సేకరిస్తున్నారని పలువురు విస్మయం చెందుతూ చూస్తున్నారే తప్పా వారిని ఎవరు కదిలించలేకపోయారు. డివిజన్‌లోని పలు గ్రామాలలో ముగ్గురు నలుగురు యువకులు దురషన చెట్లు ఎక్కి కొమ్మలను నరికి క్రిందపడేసి ఆటి నుంచి చిన్న చిన్న పుల్లలుగా సేకరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు చూసిన ప్రభాతవార్త వారిని పలకరించగా ఇందుకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. తమది కలకత్తా పట్టణం అని ప్రతి సంవత్సరం ఈ ప్రాంతానికి వచ్చి ఈ చెట్లకు కట్టెపుల్లలను సేకరించి అక్కడ విక్రయిస్తామని తెలిపారు. కలకత్తాలో ఎర్రని రంగును తయారు చేసే ఫ్యాక్టరీ ఉందని, తాము దురషన చెట్టు కట్టెపుల్లలను సేకరించి తాము నివాసం ఉన్న చోట ఆ కట్టెపుల్లలకు ఉన్న బెరడును సేకరించి కలకత్తాకు తరలిస్తామన్నారు. కొంత మందిని కలకత్తా నుంచి ట్రేన్‌లో వరంగల్‌కు వచ్చి అక్కడ రూమ్ అద్దెకు తీసుకొని ఉంటామని ప్రతి రోజు ఉదయం చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లి అక్కడ దురషణ చెట్టు వద్ద కట్టెపుల్లలను సేకరిస్తామన్నారు. బెరడును తొలచి బస్తాలలో నింపి ట్రేన్‌లో వేసుకొని కలకత్తాకు తీసుకుపోయి ఫ్యాక్టరీలో విక్రయిస్తామన్నారు. కిలో బెరడుకు రూ.150 నుంచి ఇన్నూరి ఒక్కొక్కరం, ప్రతి సారి 100 కిలోలకు పైగా తరలిస్తామన్నారు. నెలలో రెండు సార్లు వచ్చిపోతుంటామని ఇందుకు తమ ఖర్చులు పోను నెలకు రూ.20వేల నుంచి 25వేల వరకు ఆదాయం మిగులుతుందన్నారు. కలకత్తాలో తమకు జీవనోపాధి లేనందున ఈ వృత్తిని ఎంచుకొని గత కొన్ని సంవత్సరాల నుంచి కట్టెపుల్లల సేకరణ చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం సీజన్‌లో చెట్లు ఏపుగా పచ్చగా పెరగడం వల్ల మూడు నెలలు కట్టెపుల్లలను సేకరిస్తామన్నారు. ఇలా దురషన చెట్లు తమకు జీవనోపాధిగా మారాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ బెరడును ఫ్యాక్టరీలో శుద్ధి చేయగా ఎర్రని రంగు వస్తుందని ఈ రంగును బూట్‌పాలిష్, నేల్‌పాలిష్‌లకు ఉపయోగిస్తారని తెలిపారు. తమ ఇండ్ల వద్ద చేసుకునే పనితో పాటు అదనంగా కట్టెపుల్లలను సేకరించడం వల్ల అదనంగా ఆదాయం వస్తుందని వారు తెలిపారు. కలకత్తా నుంచి వచ్చి కట్టెపుల్లలు సేకరిస్తుంటే ఈ ప్రాంత ప్రజలు మమ్మల్ని వింతగా చూస్తున్నారని అడిగిన వారికి సమాధానం చెబుతున్నామని, ఇక్కడి వారు తమకు సహకరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**– ఈ చెట్లతోనే జీవనం కొనసాగుతుంది....**



ప్రతి సంవత్సరం మూడు నెలల నుంచి నాలుగు నెలలు ఈ ప్రాంతంలో ఉన్న దురషణ చెట్లు తమకు జీవనోపాధిని ఇస్తున్నాయని జబదం అనే వ్యక్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాను తన స్నేహితులతో పాటు ప్రతి సంవత్సరం వర్షాకాలం సీజన్‌లో వచ్చి కట్టెపుల్లలను సేకరించి కలకత్తాకు తరలిస్తామన్నారు. కొంత మందిని గుంపులు గుంపులుగా వస్తామని వరంగల్ పట్టణంలో అద్దెకు ఉండి వీటిని తరలిస్తుంటామన్నారు. ప్రతి సంవత్సరం రూపాయలు లక్ష నుంచి లక్షాయాబై వేల వరకు ఆదాయాన్ని సమకూర్చుకుంటామని దీంతో తమ కుటుంబాలు దీంతో తమ కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉంటామన్నారు. వీరితో పాటు జమాలోద్దిన్, బార్కన్, బాషిత్ తదితరులు వచ్చినట్లు తెలిపారు.

## రావణాసుర వధ పేరుతో దోపిడి...?!!

### కార్యక్రమానికి 20 లక్షల కేటాయింపు...!!

### సదుపాయాలు కల్పించనీ మున్సిపాలిటీ !!

### మున్సిపాలిటీ అధికారుల ఇదో రకం దోపిడి...?

**భూపాలపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులు రావణాసుర వద పేరుతో దోపిడీకి పాల్పడ్డారు. ఈ కార్యక్రమానికి సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుందని కార్యాచరణ రూపొందించి, అందులో నామమాత్రంగా ఖర్చు చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో దసరా, సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని అధికారులు సుమారు 20 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా లు వేశారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 71 ప్రదేశాల్లో పట్టణ ప్రజలు సద్దుల బతుకమ్మ ఆడుకోవడం కోసం భూమిని చదును చేయడం తో పాటు విద్యుత్ ఇతర అలంకరణ పనులను నామమాత్రంగా చేపట్టారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను సైతం ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా ముందస్తుగా నిర్ణయించిన ప్రదేశాల్లో సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భూపాలపల్లి మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా దసరా పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన రావణాసుర వద కార్యక్రమంలో భాగంగా 6000 మందికి వీక్షించడం కోసం కుర్చీలను ఏర్పాటు చేస్తున్నామని, సాంస్కృతిక ఇతర కార్యక్రమాలను నిర్వహించడం కోసం జబర్దస్త్ టీం ను ప్రత్యేకంగా రప్పిస్తున్నట్లు మున్సిపాలిటీ అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. కానీ దసరా పర్వదినం సందర్భంగా స్టేడియం కు వేలాదిమంది ప్రజలు హాజరుకాగా కొంత మందికి మాత్రమే కూర్చోవడా నికి కుర్చీలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. కనీసం ప్రత్యేక విఐపి వీవీఐపి లాంజలను గతంలో ఏర్పాటు చేయగా, ఈసారి అటువంటి ఏర్పాట్లు చేయలేదు. గతంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం వచ్చిన జబర్దస్త్ ఇతర కళాకారులు పట్టణ ప్రజలను ఎంతో అలరించగా ఈసారి వచ్చిన జబర్దస్త్ టీం సభ్యులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకోకపోవడం గమనార్హం. అంతేకాకుండా 40 అడుగుల ఎత్తుగల రావణాసుర విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పటికీ నాణ్యత లేకుండా ఏర్పాటు చేసినందున అట్టి కార్యక్రమం హాజరైన వారిని ఆకట్టు కోలేకపోయింది. ఇది ఇలా ఉండగా సింగరేణి యాజమాన్యం బిఆర్ అంబేద్కర్ స్టేడియం తో పాటు పట్టణంలోని పలు కాలనీలలో విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించగా మున్సిపాలిటీ రావణాసుర వద పేరుతో 20 లక్షల ఖర్చు చేయడం పట్ల పలు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఖర్చులు మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు కమిషన్ పేరుతో దండుకున్నట్లు పట్టణ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో రావణాసుర వద కార్యక్రమానికి మంచి పేరు రాగా, ఈసారి మాత్రం అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడడం మూలంగా పేలవంగా జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో భూపాలపల్లి ప్రజా ప్రతినిధులు సమగ్ర విచారణకు ఆదేశించాలని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఈ విషయమై భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ బుర్రి శ్రీనివాస్‌ను వివరణ కోసం మొబైల్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు.

## కోరుకున్న భక్తులకు కొంగుబంగారం

# శ్రీ వేట వెంకటేశ్వర స్వామి

### నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### జంతుబలిచ్చి భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఇచ్చటి ఆనవాయితీ

### నేటి నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు.

**గార్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త;** రాష్ట్ర నలుమూలల నుండి కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీ వేటవెంకటేశ్వర స్వామికి ఈనెల 5వతేది నుండి 12వ తేదీ వరకు వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా దేవాదాయ కార్యనిర్వహణ అధికారి గూడూరు సంజీవరెడ్డి తెలిపారు. గార్ల నుండి మూడు కిలోమీటర్ల దూరంలో మర్రిగూడెం గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి కి ప్రతిఏటా అశ్వయుజ మాసంలో వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఆలయ పురాణం ప్రకారం... తిరుమల తిరుపతి శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి స్వయంభుగా వేట మార్గాన ఈ ప్రాంతానికి విచ్చేసి అవతరించినట్లు పూర్వీకులు చెప్పున్నారు. సుమారు 500 ఏండ్ల పైబడి ఈ ప్రాంతానికి రామయణం వెంగళయ్య అనే నిరుపేద చాత్తాద వైష్ణవుడికి స్వామి దర్శనమిచ్చి ఇక్కడ తనకొక దేవాలయం నిర్మించి నిత్య ధూప దీప నైవేద్యాలతో ఆరాధించి పూజలు జరిపించాలని ఆజ్ఞాపించినట్లు, అందుకు వెంగళయ్య గ్రామ ప్రముఖుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు పూర్వీకులు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర నలుమూలల



నుండి భక్తులు వస్తూ కోరిన కోరికలు తీర్చినందుకు మొక్కిన కోరికలు తీర్చుకొని జాతర నిర్వహిస్తారు. స్వామి వేట మార్గాన వచ్చి చేతభూనిన ఆరు అడుగుల కత్తిని ఆలయానికి అభిముఖంగా ప్రతిష్టించబడింది. ఇక్కడే భక్తులు తమ మొక్కుల కోసం జంతుబలులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. కాకతీయుల కళానైపుణ్యం తో అపూర్వమైన దేవాలయాన్ని నిర్మించారు. సుందర మూర్తులైన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి ఉత్సవ విగ్రహాలను భూపాల్ పట్టణంలోని ఒంటి మీసం తోటలో లభ్యం కాగా ఆనాటి నుండి పొరుగు మండలమైన దోర్నకల్ సమీపంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మల్లం గోపయ్య, మల్లం నర్సయ్య, లు గార్లకు తరలించి ఇక్కడ ప్రతిష్టించారు. ఆనాటి నుండి నేటి వరకు వంశపారంపారంగా అదే కుటుంబానికి చెందిన వారు స్వామివారి కల్యాణానికి తలంబ్రాలు తీసుకొని రావడం ఆచారం. ప్రతి యేట కళ్యాణం అనంతరం స్వామి వారు అమ్మపాలెం గ్రామంలో మూడు రోజులపాటు గడుపుతుండటంతో అమ్మపాలెం గ్రామ అల్లుడుగా స్వామివారిని చెప్పుకుంటారు. అంతేకాక ఈ దేవాలయం ప్రాంగణంలో శివాలయం సహితం వెలిసింది అందుకే శివకేశవులు వెలసిన పుణ్యక్షేత్రంగా తిరునాళ్ల ఉత్సవాలు జరుపుకుంటారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కి జరిపే నిత్య పూజ కార్యక్రమాలు... 5న ఆదివారం ఉ. గం.7లకు గార్ల పాఖాల యేటి నుండి బిందెతీర్థం వేదవాద్య ఘోష, పరస్పరం తీసుకరావడం. ఉ.గం9:30 లకు స్వామివారికి స్నపన, తిరుమంజనం జరుపబడును. 6న సోమవారం సా.గం4లకు భూ.గోధా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను గార్ల నుండి మర్రిగూడెం గ్రామంలోని ఆలయానికి తీసుకురావటం. రా.గం.8లకు విశ్వక్సే నారాధన, పుణ్య హవాచన, రక్షాభంధన, ఋత్విగ్వరణ, మృత్యం గ్రహణం, అంకురారోపణ, గరుడాదివాసం. 7న మంగళవారం ఉ.గం. 6లకు ప్రాబోధికి, అగ్నారాధన, అధివాస హోమం, గం.9.30లకు ధ్వజారోహణం, బలిహరణ, చతు స్థానార్చన, భేరిపూజ, దేవతాహ్వానం, మ.గం1నుండి గం.3ల వరకు గరుడ సేవ, సా.గం. 4లకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణోత్సవం. 7గం.లకు అన్నదాన కార్యక్రమం, అనంతరం నిత్య హోమం, బలిహరణ. 8న బుధవారం ఉ.గం 8లకు నిత్య హోమం, బలిహరణ, సా. 6:30 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య హోమం, బలిహరణ, హనుమద్వాహన సేవ. 9న గురువారం ఉ.గం8లకు నిత్య హోమం, బలిహరణ, సా. 6:30 గం.లకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ, నిత్య హోమం, సదస్యం, గరుడవాహన సేవ. 10న శుక్రవారం ఉ. 8 గం.లకు నిత్య హోమం, బలిహరణ, మ.1గంట నుండి 3 గం.ల వరకు స్వామివారి గరుడసేవ, సా.4గం.లకు శ్రీవారి తెప్పోత్సవం. రా. 8 గం.లకు హంస వాహన సేవ. 11న శనివారం ఉ.8 గం.లకు నిత్య హోమం, బలిహరణ, సా.గం.5.30లకు పారువేట, అశ్వవాహన సేవ, రా.గం.8:30 లకు మహాపూర్ణాహుతి, 12న ఆదివారం ఉ.8.30 గంటలకు ధోపోత్సవం, గజవాహన సేవ, 10 గం.లకు చక్రస్నానం, సా.గం. 6:30 ధ్వజ అవరోహణం, శ్రీ పుష్ప యాగం, చతుర్వేద స్వస్తి, ద్వాదశవరణ ఋత్విక్ సన్మానం. నిత్య కార్య క్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఖమ్మం నుండి లింగాల, పొన్నేకల్, పుల్లూరు వయా మర్రిగూడెం మీదుగా గార్ల కు బస్సుల సౌకర్యం, గార్ల నుండి మర్రిగూడెం దేవస్థానానికి ప్రవేటు ఆటోల సౌకర్యం కలదని, రాష్ట్ర, జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసి వేట వెంకన్న కృపకు ప్రాప్తులు కాగలరని ఆలయ అర్చకులు రామాయణం అమృతాచార్యులు కోరారు.

# భూ తగాదాలతో అన్నపై తమ్ముళ్ల హత్యాయత్నం



మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూర్ మండలం వన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని (కొత్తపల్లి) లో భూమి తగాదాలతో స్వంత అన్నపై ఇద్దరు తమ్ముళ్లు పదునైన ఇనుప ఆయుధంతో దాడి చేసి హత్యాయత్నం చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు..కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయిని కొమురయ్య(45) శనివారం తెల్లవారు జామున పాలు పితకడానికి పొలం వద్దకు తన బైక్ పై వెళ్తుండగా దారిలో చెట్టు చాటున కాపుగాసి కొమురయ్యపై అతని తమ్ముళ్లు బోయిని అంజయ్య,బోయిని లక్ష్మణ్ లు జంతువులను వేటాడే పదునైన ఇనుప ఆయుధంతో వెనుక నుండి వీపులో దాడి చేశారు.దాడి జరిగిన సమయంలో కొమురయ్య దాడిని గమనించి కేకలు వేయడంతో దాడి చేసిన ఇద్దరు పరార్ అయ్యారు.కొమురయ్య వీపుపై తీవ్ర రక్త గాయాలతో కుప్పకూలాడు.ఇనుప ఆయుధం కొమురయ్య వీపులో గుచ్చుకుని అలాగే ఉండిపోయింది.కుటుంబ సభ్యులు కొమురయ్యను హుటా హుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు కొమురయ్య వీపులో నుండి ఇనుప ఆయుధాన్ని తొలగించి చికిత్స అందించారు.భూమి తగాదాలతోనే కొమురయ్యపై దాడి చేసినట్లు బాధితుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సిఐ సంజీవ్ తెలిపారు.

# స్థానిక పోరుకు సై అంటున్న యువత, ?

ఎన్నికల్లో పోటీకి ఆశావాహుల ఉత్సాహం

ఎండపల్లి ప్రభాతవార్త:




మండలంలో స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీ ఎన్నికలకు పల్లెల్లో సందడి ఎక్కువైంది. ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటించిన అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో,ఆశావాహులు పల్లెల్లో హడావిడి చేస్తున్నారు. ఈసారి ముఖ్యంగా, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ జాతీయ పార్టీలలో పోటీ ఎక్కువగా ఉండడం అలాగే ప్రాంతీయ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు నుండి పలువురు పోటీలో ఉండటం విశేషం కాని జాతీయ పార్టీల ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లకు తీవ్రమైన పోటీ ఉండే అవకాశం ఉంది. గ్రామపంచాయతీలో సైతం పార్టీ అభ్యర్థులను టికెట్ లేకుండా బలపరచాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించడంతో ఒక్కొక్క గ్రామానికి ఐదు నుండి పది మంది వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు పోటీ పడుతున్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం లో ఉండడంతో అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు వచ్చే అవకాశం ఉండడం, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఎలాగైనా గెలవచ్చని ఆలోచనలో పోటీదారులు ఆశపడుతున్నారు. మండలంలో పలువురు నాయకులు తమకు అనుకూలంగా వచ్చిన రిజర్వేషన్ ఉన్నచోట పోటీకై ప్రయత్నాలు చేస్తున్నారు. జెడ్పిటిసి ఎస్సీ మహిళా కు రావడం అలాగే , జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ మహిళా రిజర్వు కావడంతో మండలంలో గెలిచిన వారే జడ్పీ చైర్మన్ కు కీలకంగా మారే అవకాశం ఉన్నందున ఇక్కడ పోటీ చేయడానికి చాలా అభ్యర్థులు ముందుకు వస్తున్నారు. పలువురు చర్చించుకుంటున్నారు. అంతేగాక అత్యంత సమీప వ్యక్తులు జెడ్పీటీసీగా టికెట్ ఇవ్వాలని పలువురు మంత్రి,నాయకుల వెంట పడుతున్నారు. ఇప్పటినుండే టికెట్ కోసం పలువురు నాయకులు మంత్రి,మండల అధ్యక్షులు వెంట తిరుగుతూ నానా తంటాలు పడుతూ, గ్రామాల్లో సైతం తమ క్యాడర్ నిలుపుకోవడానికి ఓటర్లను మచ్చిక చేయవలసి వస్తుంది. ఈసారి పల్లె రాజకీయ ముఖచిత్రం బాగా మారిపోయింది. ఎన్నికల్లో పోటీకి యువతరం తహతహలాడుతోంది.సర్పంచ్ పదవిపై పెద్ద సంఖ్యలో యువ నేతలు కన్నేశారు. రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా భావించే సర్పంచ్ కుర్చీని స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. రిజర్వేషన్లు కూడా కలిసి రావడంతో చాలా మంది తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోవాలని యత్నిస్తున్నారు. సర్పంచ్‌గా గెలవాలంటే గ్రామంలో పట్టు పెంచుకోవాలన్న భావనతో ఇప్పటికే చాలా మంది సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.. తమ సన్నిహితులు, నమ్మకస్తులను కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. తనకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు, గ్రామంలో సేవా కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఎవరైనా చనిపోతే లేకపోతే అనారోగ్యంతో బాధ పడుతుంటే వాళ్ల ఇళ్లకు వెళ్లి పరామర్శించడం, ఆర్థికంగా ఎంతో కొంత సహాయం చేయడం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి హడావుడి చేస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయస్థానాలు వెలువరించే తీర్పు కోసం ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది

# మండలంలో కాషాయ జెండాను ఎగురవేద్దాం

బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను, టీఆర్ఎస్ అవినీతి పాలనను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాషాయపు జెండా ను ఎగురవేయాలని శనివారం కొత్తపల్లి లో జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో తీర్మానం చేసుకొని కార్యకర్తలకుపిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఆశావాహు లతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలు చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో కేంద్రం లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని వారు తెలిపారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు.డబుల్ బెడరూమ్ ల మంజూరు లో ప్రతీ గ్రామం లో పేద ప్రజానీకానికి చాలా వివక్ష జరిగిందని పేర్కొన్నారు.పెన్షన్ ల మంజూరు గురించి ప్రభుత్వం మర్చిపోయిందని ఆరోపించారు. గ్రామాల్లో కేంద్ర మంత్రి నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీజేపీ ప్రజలు ఆదరిస్తున్నారని ఇందుకు లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మద్యం సేవించి వ్యక్తి మృతి

ప్రభాతవార్త-పెద్దపల్లి:



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోడూరి రాజేశం 35 ఏళ్ల కరీంనగర్ లో ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేసుకుంటూ జీవించేవాడు భార్య చనిపో వడంతో చొప్పదండికి చెందిన సౌందర్యను 2024లో వివాహం చేసుకున్నాడు ఇటీవల రాజేశ్ మామ చొప్పదండిలో మృతి చెందడంతో అక్కడికి తాగి అని ఎలిగేడుకు తీసుకువచ్చాడు పండగ రోజు బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య సౌందర్య ఎలిగేడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వెతికగా ఎలిగేడు లోని ఉన్ని కేంద్రంలో మృతి చెంది ఉన్నాడు సౌందర్య ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎలిగేడు ఎస్సై మధుకర్ ఎస్సైవో రామచంద్రములు తెలిపారు.

## కారు ధ్వంసం కేసులో నిందితుడిపై కేసు నమోదు

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల (గొల్లపల్లి) గ్రామంలో కారు ధ్వంసం చేసి లక్ష రూపాయల నష్టం కలిగించిన ఘటనపై కోనరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 2న వట్టిమల్ల గ్రామానికి చెందిన బండ రవి, అనే వ్యక్తి కారు ధ్వంసం చేసిన అదే గ్రామానికి చెందిన మెడుదుల కార్తీక్, అనే వ్యక్తి కారును ధ్వంసం చేశాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. కె. ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసినట్లుఎస్సై తెలిపారు.

## మేకల మందపై గుర్తుతెలియని జంతువు దాడి

రెండు మేకలు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గాజులపల్లి గ్రామంలో గుర్తుతెలియని జంతువు దాడిలో మరో మేకల మందపై దాడితో రెండు మేకలు మృతి చెందాయి దీంతో ఒకే గ్రామంలో రెండు రోజుల వ్యవధిలోనే 9 గొర్రె పిల్లలు రెండు మేకపిల్లలు మృత్యువాత పడ్డాయి. పశ్చిమ రాజేశం మేకల మందపై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో రెండు మేకపిల్లలు మృతి చెందాయి. బుధవారం రాత్రి గంగుల కనకయ్య గొర్రె మందపై గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో 9 గొర్రె పిల్లల పీకలు కొరికి చంపాయి. ఒకే గ్రామంలో గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో గ్రామస్తులు పాడి రైతులు భయాందోళన చెందుతున్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన మాటేటి శేఖర్ (40) గ్రామంలో మీసేవ సెంటర్ నిర్వహణ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రోజు ఊరి చివరన పొలాలలో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు.గత నాలుగు సంవత్సరాల నుండి తీవ్ర అనారోగ్యంతో పిట్స్ వ్యాధితో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా తక్కువ కావడం లేదని జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం రోజున గడ్డి మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలపడంతో మృతుని కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయగా శనివారం రోజు ఉదయం చికిత్స పొందుతూ మృతుడు చనిపోయినాడు అని శేఖర్ భార్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మండల ఎస్.ఐ రాజు తెలిపారు.

# కాటారం వార్త

## మృతునికుటుంబానికి ఆర్థిక చేయూత

**రూ.10,000 ఆర్థిక సాయం అందించిన జక్కం సురేష్**

మహాదేవపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని హరిత హోటల్ లో ఇదివరకు విధులు నిర్వహించిన కాళేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ బలీం(33) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బలీం కుటుంబ సభ్యులను హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్, సిబ్బందితో కలిసి ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక చేయూతగా వారి కుటుంబ సభ్యులకు రూ.10000/ ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా బలిమ్ కుటుంబ సభ్యులు హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలే

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులుంటారని అలాంటి వారిలోని క్రీడానైపుణ్యం, ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియర్ లీగ్ 10 లో పాల్గొన్న గారెపల్లి క్రికెట్ అసోసియేషన్ టీమ్ కు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామ్మిళ్ల కిరణ్, మల్హర్ రావు మండల్ మహీ333 డిసైడర్స్ టీమ్ కి త్రిశూల్ విజినరీ స్టూడియోస్ (హే భగవాన్ మూవీ మేకర్స్) స్పాన్సర్స్ చేసిన టీ షర్ట్‌లను ఆయన అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ప్రతిభను గుర్తించాలంటే ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి క్రీడల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి క్రీడాకారుడు ఆడి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగాలని ఆయన ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు తోట జనార్ధన్, బాసాని రవి, టిఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, వుర వెంకటేశ్వర రావు, పంతకాని సడవలి, తైనేని సతీష్, చీమల వంశీ, వంగల రాజేందర్, గుండ్లపల్లి అశోక్, జాడీ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ పరిధిలో పంతకాని వినయ్, తోట చంద్రయ్య, మాచర్ల మల్లేష్ ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం పరామర్శించారు. తోట శేఖర్ కాలు ఫ్రాక్చర్ కాగా వారినీ, తోట రవి ఇటీవల ఇసుక లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసీ తోట జనార్దన్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, పంతకాని సడవలి, కొండగోర్ల వెంకటస్వామి, చీమల వంశీ, వంగల రాజేందర్, కుడుదుల రాజబాపు, జాడీ శ్రీశైలం, బోడ తిరుపతి, తదితరులు ఉన్నారు.

## జడ్పీటీసి బరిలో బొల్లం కిషన్..!

**కార్యకర్త స్థాయి నుండి మండల ప్రధాన కార్యదర్శిగా సేవలు**

మహాదేవపూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ మహాదేవపూర్ మండలం నుండి బిజెపి పార్టీ తరఫున జడ్పిటిసి బరిలో ఉంటున్నట్లు తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా బిజెపి పార్టీలో కార్యకర్త స్థాయి నుండి మండల ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తలకు, ప్రజలకు సేవ చేసుకుంటూ ఎదిగిన నాకు బిజెపి పార్టీ గుర్తించి మహాదేవపూర్ జెడ్పిటిసి టికెట్ కేటాయిస్తే మండల ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులతో ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పాటుపడతానని, వారి గొంతునై పోరాడుతానని అన్నారు. ఈ మేరకు మండల ప్రజలందరు ఆశీర్వదించి దీవించాలని కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న సిసిఎఫ్ బిట్ల ప్రభాకర్

మహాదేవపూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో కాళేశ్వరం సర్కిల్ సిసిఎఫ్ బిట్ల ప్రభాకర్, వారి స్నేహితులతో కలిసి స్వామివారిని శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు తూర్పు ద్వారం గుండా మంగళ వాయిద్యాలతో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానందదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన చేశారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎఫ్ డి ఓ సందీప్ రెడ్డి, మహాదేవపూర్ రేంజర్ రవి, బీట్ ఆఫీసర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు

**బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గా మానెం రాజబాబు**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా జక్కు శ్రావణ్**

కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని గారేపల్లి గ్రామానికి చెందిన మాన్నే రాజబాబును కాటారం మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా, మండల అధికార ప్రతినిధిగా జక్కు శ్రావణ్ లను నియమించడం జరిగిందని బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ తెలిపారు. ఈ నియమాకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు హర్షిని రాకేష్ కి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, రామిల్ల కిరణ్, తోట జనార్ధన్, కొండగోర్ల వెంకట స్వామి, కుడుదుల రాజబాపు, బాసాని రవి, వంగల రవీంద్రాచారి, నరివేద్ది శ్రీనివాస్, చీమల వంశీ, జాడి శ్రీశైలం, కామిడి ప్రమోద్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాదా సీదాగా..సరదాగా కాసేపు



కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజల్లోకి వస్తే ఎప్పుడు బిజీగా గడుపుతారు. ఇక ప్రతిపక్ష హోదా ఉంటే మాత్రం క్షణం తీరిక ఉండదు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండాల్సి ఉంటుంది. కొద్దిసేపు ఎక్కడైనా సరదాగా ఉండేందుకు ప్రయత్నించినా సమయం దొరకదు. కానీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కాసేపు సరదాగా స్థానిక నాయకులతో ముచ్చటించారు. కాటారం మండలంకేంద్రంలో ఓ కార్యక్రమానికి వచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్థానిక నాయకుల తో కలిసి ఇలా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి ప్రధాన కూడలిలో ప్రకాష్ శెట్టి టీ స్టాల్ వద్ద సాధారణ వ్యక్తుల్లా టీ తాగుతూ ముచ్చటించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసి తోట జనార్దన్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ మానేం రాజబాపు, కుడుదుల రాజబాపు, పంతకాని సడవలి, వంగల రాజేందర్, తైనేని సతీష్, బోడ తిరుపతి, తదితరులు ఉన్నారు.

## జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో చోరీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :

మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకుశనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ ్మనరసయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ఇదే అదునుగా భావించి గుర్తు తెలియని వ్యక్తులు వంటగది తలుపు పగలగొట్టి వంట పాత్రలు ఎత్తుకెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాల పున:ప్రారంభం రోజున వంట కార్మికులు వంట చేసేందుకు గది వద్దకు వెళ్ళగా దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించారు. హెచ్ఎం లక్ష్మీ ్మనర్సయ్య, ఉపాధ్యాయులతో వంట గది వద్దకు వెళ్లి పరిశీలించారు. వంట పాత్రలు లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతికి మాతృవియోగం

నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం జరిగింది. మృతురాలు దొంతి కాంతమ్మ (92) వృద్ధప్య సమస్యతో బాధపడుతుండగా ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించగా శనివారం మృతిచెందింది. ఆమెకు పెద్దకుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రాంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవాన్‌రెడ్డిలు నలుగురు కొడుకులు ఉన్నారు. వీరిలో భగవాన్‌రెడ్డి అమెరికాలో ఉంటున్నారు. డివిజన్‌లోని అమీనాబాద్ గ్రామానికి చెందిన వీరి కుటుంబం హన్మకొండలో నివాసం ఉంటున్నారు. నేడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఎన్నికల నియమావళి పాటించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల నియమాలని తప్పనిసరిగా ప్రతి అధికారి పాటించాలని నల్లబెల్లి మండల ప్రత్యేక అధికారి ఏ దేవేందర్ సూచించారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం స్థానిక ఎన్నికల నిర్వహణపై ఉన్నతాధికారుల ఆదేశానుసారము స్థానిక అధికారులకు బూతు లెవెల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఎంపీడీవో పి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము తప్పనిసరిగా ఎన్నికల నియమాలని పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముప్పుకృష్ణ. ఎస్సై వి గోవర్ధన్. పి ఆర్ ఏ ఈ ఎండి అమీర్ సల్మాన్. కార్యాలయ సూపరిండెంట్ ఎండి అబీద్ అలీ గ్రామపంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు బూతు లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం

**-రాణా ప్రతాప్ రెడ్డి**

చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

త్వరలో జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రానా ప్రతాపరెడ్డి అన్నారు మండలం లోని చెరువుకొమ్ము తండా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు పాలీయ శోందర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరపుల శేఖర్ అధ్యక్షతన బిజెపిలో చేరారు వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి, గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను సిద్ధం చేయడానికి సమగ్ర కార్యాచరణతో మండల స్టీరింగ్ కమిటీ పనిచేస్తుందన్నారు కార్యకర్తలందరూ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు సిద్ధంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, అచ్చ దయాకర్, తాళ్లపెల్లి రాము, కొంకిసి విఘ్నేష్, జూలూరి మనీష్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట సిఐపై ఆరోపణలు చేయడం సరికాదు

చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ సి ఐ రఘుపతి రెడ్డి పై కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ అన్నారు ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో దసరా ఉత్సవం రోజున అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు స్థానిక బొడాయి ఆవరణలో జరిగాయన్నారు అక్కడికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారన్నారు శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం పోలీసులు ఉన్నారన్నారు తెలంగాణ ఆచారం ప్రకారం కుల సంఘాల ఆధ్వర్యంలో దసరా వేడుకలు జరగగా సిఐ సమక్షంలోనే జరిగిందంటూ ఫిర్యాదులు చేయడం సిగ్గుచేటు అన్నారు గొడవ జరుగుతే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించే ప్రజలు ఇలా మాట్లాడటం మంచిది కాదన్నారు ఇప్పటికైనా స్థానిక ప్రజలు సిఐకి అండగా నిలుస్తారన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు

చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దామెరుపుల శేఖర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కరీంనగర్ పర్యటన వచ్చిన కేంద్ర మంత్రి వద్దకు వెళ్లి శాలువ కప్పి సన్మానించారు అలాగే గ్రామ అభివృద్ధి కోసం ఖాదరపేట లో రామాలయం నిర్మాణం కోసం కేంద్రం నుండి నిధులు ఇవ్వాలని కోరడం జరిగింది అన్నారు వీటితో పాటు పలు విషయాలను ఆయన మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని మండల అధ్యక్షుడు పేర్కొన్నారు వీరి వెంట బీజేవైఎం మండల అధ్యక్షుడు కోరే రాకేష్ హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు గ్రామానికి చెందిన మరాటి బీరన్న అనే గొర్రెల కాపరి వాహనం ఢీకొని శుక్రవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు పరామర్శించిన వారిలో మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి మాజీ సర్పంచ్ మేకల నరసయ్య బొంత శ్రీనివాస్ కుండే కుమారస్వామి తాళ్లపల్లి నరసయ్య, ప్రతాపరెడ్డి లక్కరాజు జి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమ్మవారి నిమజ్జన వేడుకలు

ఖానాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రతిష్ఠింపబడిన అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన వేడుకలు భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని యూత్ సభ్యులు ప్రశాంత్ నాగన్న సాయిరాం హేమంత్ అనీల్ వంశీ శ్రీకాంత్ రంజిత్ వంశీ ముకేష్ జగదీష్ కార్తీక్ రామకృష్ణ సుమంత్ మణికంఠ లోకేష్ భాను గణేష్ అనిల్ నాని మరియు బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానేరు వాగులో గల్లంతైన శవం లభ్యం

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



మానేరు వాగులో గల్లంతైన అజ్మీర రాజేందర్ (40) మృతి దేహం కాల్వ పల్లి శివారు మానేరు వాగులో లభ్యమైనట్లు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. అక్టోబర్ రెండున చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన అజ్మీరా రాజేందర్ (40) అనే వ్యక్తి పని నిమిత్తం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి వెళుతున్న క్రమంలో మానేరు దాటుతూ లోతైన ప్రాంతంలో గల్లంతయి నీటిలో మునిగిపోయిన. విషయం తెలియగానే స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు ముమ్మారంగా చేపట్టిన విషయం తెలిసిందే. కాగా గల్లంతయిన అజ్మీర రాజేందర్ (40) మృతి దేహం కాల్వ పల్లి శివారు మానేరు వాగులో లభ్యం కాగా సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, వైద్యాధికారి సంఘటన స్థలానికి వెళ్లి శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా మానెం రాజబాబు

కాటారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు కాటారం మండలం గారేపల్లి గ్రామానికి చెందిన మాన్నే రాజబాబును కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా నియమించినట్లు తెలిపారు. నియమాకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసీ తోట జనార్దన్, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, కొండగొర్ల వెంకటస్వామి, పంతకాని సడవలి, వంగల రాజేందర్, తైనేని సతీష్, బోడ తిరుపతి, జాడీ శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల రిజర్వేషన్లను రద్దు చేయాలి

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్**

**మండల అధ్యక్షులు సోలం హరిశంకర్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్04 :


స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రవేశపెట్టిన గిరిజనేతరుల రిజర్వేషన్లను రద్దు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి, కొమరంభీం, ఆసీఫాబాద్, అదిలాబాద్ జిల్లాలో జడ్పీ ఛైర్మన్ పదవులు ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అవకాశం కల్పించే రొటేషన్ పద్దతి వెంటనే నిలిపివేయాలన్నారు. 1/70 చట్టం, పీసా చట్టం 1976 వంటివి ప్రభుత్వం ప్రభుత్వం కల్పించిందని, ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంకే ఉందన్నారు. ఈ సమావేశంలో టి.రవికుమార్, సీహెచ్.రామకృష్ణ, ఎం.ప్రసాద్, పి. వీరభద్రం, రాంబాబు, నాగేందర్, కుమారస్వామి, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# మాకొద్దు స్థానిక ఎన్నికలు..

### పదవులు అగ్రవర్ణాలకు కట్టబెట్టడం రాజ్యాంగ విరుద్ధం..?

### స్వయం నిర్ణయాధికారాన్ని కోల్పోతున్న ఆదివాసీలు..





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త**

భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 244, క్లాజ్ (2) ప్రకారం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో జనాభాతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల స్థానాలను షెడ్యూల్డ్ తెగలకు కేటాయించాలని ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. శనివారం ఈ సంఘం ఆధ్వర్యంలో మంగపేట తహసీల్దార్ , ఎంపీడీఓ లకు వినతి పత్రం అందించారు. జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను గిరిజనేత ులకు కేటాయించడం రాజ్యాంగవిరుద్ధం అని వారు వినతిపత్రం లో పేర్కొనట్టు మీడియా కు తెలిపారు. దీనివల్ల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు ఉల్లంఘనకు గురవుతాయి అని , గిరిజనులు తీవ్రంగా నష్టపోతారు అని తెలిపిననట్లు వివరించారు. పంచాయతీ షెడ్యూల్డ్ ఏరియా విస్తరణ చట్టం షెడ్యూల్డ్ తెగలకు స్వయం పాలనా అధికారాన్ని ఇచ్చిందని తెలిపారు. కానీ వలస గిరిజనేతరులకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా ఆదివాసీల స్వయం పాలనా అధికారం సమాధి చేయబడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఆదివాసీల స్వయం పాలనా, స్వయం నిర్ణయాధికారాలను పాలకులు కాలేరా యొద్దని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా నిర్మితమైన ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వలస గిరిజనేతరులకు రాజ్యాంగ పదవులు కట్టబెడితే షెడ్యూల్ ప్రాంతాలు చట్టాలు మరింత అన్యాక్రాంతం అవుతాయని ప్రభుత్వానికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణా రాష్ట్రం లోని ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో సర్పంచ్,ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను షెడ్యూల్డ్ తెగలకు కేటా యిస్తూ రినోటిఫికేషన్ ఇవ్వాలని ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ ఉద్యగుల సాంస్కృతిక మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గొప్ప సమ్మారావు, మన్యసీమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, ఏ ఈ డబ్ల్యూ సి ఎ మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య, వివిధ గిరిజన సంఘాల నాయకులు తాటి నాగరాజు, తోలెం నర్సింగరావు, ఎన్ లక్ష్మణ్‌పాల్గొన్నారు.

---

# వెంకటాపూర్ జెడ్పిటిసి బిఆర్ఎస్ ఆశావాహులు వీరే







**ములుగు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి టికెట్ ను ముగ్గురు వ్యక్తులు ఆశిస్తున్నట్లు తెలిసింది. ఈ ముగ్గురు వ్యక్తుల్లో టికెట్ ఎవరికి వరిస్తుందో కొద్ది రోజుల్లో తేలనుంది. వెంకటాపూర్ మండల జెడ్పిటిసి ఎస్సి కి రిజర్వ్ చేయడంతో టిఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు వ్యక్తులు టికెట్ ఆశిస్తున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన చంటి భద్రయ్య, నల్లగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనగాం రవీందర్, కేశవాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తొగరి అశోక్ లు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. చంటి భద్రయ్య గతంలో జర్నలిస్టుగా పనిచేయడంతో పాటు రెండుసార్లు జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయారు. టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. రెండుసార్లు జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన సానుభూతి ప్రజల్లో ఉందని ఒక కారణంగా టిఆర్ఎస్ పార్టీష్టతకు కృషి చేస్తున్నానని పార్టీ అధిష్టానం వద్ద టికెట్ కొరకు విన్నవించినట్లు తెలిసింది. నల్ల గుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జనగాం రవీందర్ ఎంఽ టీసీగా పనిచేసిన వ్యక్తిగా మండల ప్రజలకు పరిచయం. టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడం కాక మాల మహానాడు ములుగు జిల్లా నాయకునిగా కొనసాగుతున్నారు. అలాగే కేశవపూర్ గ్రామానికి చెందిన తొగరి అశోక్ మాజీ ఎంపీటీసీగా పనిచేశారు. టిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తూ జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నారు. కాగా ఆశవాహుల్లో పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఎవరికి ఉంటాయనేది కొద్ది రోజుల్లో తేలనుంది.

---

# రైతులను నడి రోడ్డు మీద నిలబెట్టిన దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం

### -- కేసిఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

### -- రేవంత్ పాలనలో అధోగతి

### -- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్ని ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బిఆర్ఎస్ కి ఒకే ఒక్క వర్గం ఉందని అది కేసీఆర్ వర్గమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తధ్యమని అన్నారు. వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ లత, శ్రీనివాస్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# పోతారంలో ముగిసిన బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని పోతారంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తీరొక్క పూలతో గౌరమ్మను అలంకరించి బతుకమ్మను ఒకచోటకు పేర్చి పెద్ద ఎత్తున వేడుకలను జరుపుకున్నారు, అనంతరం బతుకమ్మ పాటలతో బతుకమ్మలను నెత్తి న పెట్టుకో నీ ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు,

# స్థానిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు సాధించాలి

మల్యాల , ప్రభాత వార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అధిక స్థానాలు విజయం సాధించాలని జడ్పిటిసి పాదం శివరాజ్ అన్నారు, శని వారం మల్యాల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వ హించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని,ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు.స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు.అదేవిధంగా జడ్పిటీసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి వెనుకంజ వేయకుండా పనిచేయాలని అన్నారు.పార్టీ కి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. సంగని రవి, కొడదెల రాజన్న, బొట్ల ప్రసాద్ ,కేల్లేటి రమేష్, సామ మహిపాల్ . కట్కం లత. అవదుర్తి రమ.శక్తి కేంద్రం ఇంచార్జి లు,బూత్ కమిటీ అధ్యక్షులు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# దామోదర్ రెడ్డి కి నివాళులర్పించిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 4**

మాజీ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గొప్ప నాయకులని,తనతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ బాధాతప్త హృదయంతో తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజకీయపరంగా ఎన్ని పదవులు వచ్చినా ప్రజల సేవకు అంకితం కావడం ఆయన దగ్గర నేర్చుకున్నానని చిరుమర్తి లింగయ్య అన్నారు

# మేడారం రోడ్లకు మోక్షం ఎప్పుడో,,,?

గుంతల పడినరోడ్లతో వాహన దారెలు అవస్థలు,,
నిధులుండె, టెండర్లు కూడపూ ర్తయే కదలని కాంట్రాక్టర్లు,,





**మేడారం ప్రభాతవర్త అక్టోబర్ 04** మహజాతర సమీపిస్తుంది భక్తుల రద్దీపెరుగుతుంది. మేడారం రోడ్లకు మోక్షం ఎప్పడని భక్తులు ప్రశాని స్తున్నారు. పనులు చేపట్టెందుకె శాఖల వారిగా నిధులను కేటాయించి. విడుదల చేశారు. టెండర్లు కూడాపూర్తిచేశారు. సంబందిత శాఖ అధికారులు అధికారులను పురమాయించితె తప్ప కాంట్రాక్టర్లు కదిలేవిధంగా లేరని పిస్తుంది, ఇంకామూడు నెలల గడువు ఉందనే దిమాతో ఉన్నారు,కాని గతంలో మాదిరిగా చేస్తెమాత్రం పనులు పూర్తయిన వారానికే పాడవుతాయి. జాతరవస్తుంది. భక్తులరద్దీ మూలంగక హడా ఉడిగా చేసివదిలేసె అవకాశం ఉంది.అందుకనె మూడునెలల ముందుగానె పనులు నాణ్యతగా చేయాలనె ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆదేశించింది. ఈసారిచేసె పనులు శాశ్వతంగా చేయలని నిశ్చయించారు. కోట్లరూపాయలతో చేపట్టెపనులు గతంలో వలెచేస్తె నిధులను దుబారా చేశారనె ఆరోపనలు ఉన్నాయి. ఈసారి పనులు పకడ్బందిగా ఉండాలనె కలెక్టర్ పటిష్టమైన ఆదేశాలు జారిచేశారు. అయిన ప్పటికు అధికారులు నిర్లక్షాన్ని వీడటం లేదు. అంతర్గత రోడ్లు గుంతలు పడ్డాయి, మేడారం సందర్శించె వాహనదారులు ఇబ్బందులు పడెతున్నారు. వచ్చెమహ జాతరకు భక్తులు చత్తీష్ గడ్ ,మహరాష్ట, మధ్యప్రదేశ్ ,ఒరిస్సా,,, రాష్టాల నుంచి వేలాదిమంది భక్తులు, ఉద్యోగులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, మంత్రులు వాహనాలలో వస్తున్నారు ఆదివారం సెలవుదినం కావడంతో శనివారం సాయంత్రమె మేడారం చేరుకుంటున్నారు. ఊరిలో నుంచి గద్దెలదాక,,ఐ టి డి ఏ కార్యాలయం అవతలనుంచి హరితా హోటల్ క్రాస్ వద్ద, జంపన్నవాగు రోడ్డు ఈరోడ్లన్ని బీటిరోడ్లుగా అభివృద్ధి చేయాల్సింది, కాని పి ఆర్ ,మరియు ఆర్ అండ్ బి శాఖల అధికారులు పనులపై పట్టింపులేకుండా పోయిందని భక్తులు అంటున్నారు రోడ్లపనులు ఎప్పుడు ప్రారంబిస్తారో అనేది తెలియకుండా పోయిందంటున్నారు.

# ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెల్లాలి

రానున్న స్థానిక ఎన్నికలలో జెడ్పీటీసి ఎంపీటీసీ, సర్పం చు అభ్యర్థులను గెలిపెలక్షంగ పని చేయాలి
మంత్రి సీతక్కఆదేశాలు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలు పాటించాలి... ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు,,తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ... అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన నిస్వార్ధంగా పనిచేసి విజయన్ని మంత్రీ సీతక్కకు కానుకగా ఇవ్వాలి..



**మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 04** ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెల్లాలని అధిస్టానం కోరింది, రాబోయె ఎన్నకలను దృష్టిలో పెట్టకుని అందరు కలసికట్టుగా పనిచేయలని సూచిం చింది. మండలంలోని కాటాపురం లో నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు మండలపార్టి అద్యక్షులు బొల్లు దేవెందర్ ముదిరాజ్ మాట్లాడుతు శనివారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం, బీరెల్లి, నర్సాపూర్ , కాటాపూర్ ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలను తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది ..... ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మన మంత్రీ వర్యులు సీతక్క మన ములుగు జిల్లా కు వందల కోట్ల రూపాయలు నిధులు పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు , రహదారులు , శాశ్వత పరిష్కారం బ్రిడ్జి నిర్మాణాలను, పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు ఇందిరమ్మ ఇళ్లు , మంజూరు చేస్తూ ఏది ఏమైనా మన కాంగ్రెస్ పార్టీ లోనే అభివృద్ధిని చేసుకుంటున్నాము.. దీనికి ప్రధాన కారణం మనకు మంత్రీ సీతక్క అండగా ఉండడం మన గ్రామాలలో క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీలు , సర్పంచులు మనకు ఉన్నట్లయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కష్ట కాలంలోనే కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశాం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధిష్టానం కష్ట పడ్డ ప్రతీ ఒక్క నాయకుడు కానీ , కార్యకర్త కానీ వారి కష్టాన్ని గుర్తించి భవిష్యత్తులో కచ్చితంగా ఉన్నత శిఖరాలను అనుభవిస్తారు.కాంగ్రెస్ పార్టీకీ కార్యకర్తలే గొప్ప బలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ సర్పంచులు మంకిడీ నరసింహ స్వామీ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , సీనియర్ నాయకులు ముదురుకోల్ల తిరుపతి , పులి నర్సయ్య గౌడ్ , డైరెక్టర్ ముక్తి రామస్వామి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , యువజన నాయకులు మర్రి నరేష్ , పుల్లురి నాగార్జున , గ్రామ కమిటీ అధ్యక్షులు , సీనియర్ నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు ,పాల్గొన్నారు.

# ప్రతి గీత కార్మికునికి మొబైల్ కిట్టు,మోటార్ సైకిల్ తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 04** ప్రతి గీత కార్మికునికి మొబైల్ కిట్టు,మోటార్ సైకిల్ తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.కల్లు గీత కార్మిక సంఘం 4వ మండల మహాసభ శనివారం కొప్పు శ్రవణ్ అధ్యక్షతన గౌడ సంఘం భవనంలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 12కోట్ల 60 లక్షల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రతి గీత కార్మికునికి 50 సంవత్సరాలకు పెన్షన్ మంజూరు చేయాలని,560 జీవో ప్రకారం తాటి,ఈత వనాలు ప్రభుత్వం పెంచి ఇవ్వాలని,ప్రతి జిల్లాలో నీర ప్రాజెక్టు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని అన్నారు. అట్లాగే కల్లుగీత కార్మిక సంఘం




కార్పొరేషన్ కు నిధులు విడుదల చేసి గీత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొప్పు శ్రవణ్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా అంతటి సత్యనారాయణ గౌడ్, పుల్లెంల లింగయ్య, ముద్దం అంజయ్య,నిమ్మనగోటి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి కంట్ల మహేశ్వర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా మాడగొని సైదులు, ఉడతల శ్రీనివాస్, బస్తాల రాములు,బొడిగ నరసింహ, 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నరసింహ, గోపగోని శ్రావణ్, శివ,తదితరులు పాల్గొన్నారు.




# సీతక్క యువసేన మండల అధ్యక్షుడు రాజీనామా?

మంగపేట అక్టోబర్4, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన సిద్ధాబత్తుల జగదీష్ కాంగ్రెస్ పార్టీకి, సీతక్క యువసేన కి రాజీనామా చేస్తున్నట్టు సమాచారం. అయితే ఎందుకు రాజీనామా చేస్తున్నారో తెలియాల్సి ఉంది. గత కొంత కాలంగా స్థానిక నాయకులు, మండల నాయకులు ఆయన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమాచారం. జెడ్పీ టీసీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సీతక్క అనుచరుడిగా ఉంటున్న జగదీష్ ఒక్కసారిగా పార్టీ కీ రాజీనామా చేస్తుండటంతో మండలంలో చర్చంశ నియంగా మారింది.

# మంగపేట మండలంలో ఘనంగా దుర్గా దేవి నిమజ్జనం.

మంగపేట అక్టోబర్4, ప్రభాతవార్త.





మంగపేట మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసారి 11రోజుల పాటు పూజలు చేశారు. నిత్యం ఒక్కోరోజు ఒక్కో అమ్మవారి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు అమ్మవారి వద్ద ఉన్న లడ్డు ప్రసాదం,హుండీ, కలశం, అమ్మవారికి అలంకరించిన, అమ్మ వారికి భక్తులు సమర్పించిన చీరలను భక్తులు పాడుకోవడానికి పోటీపడ్డారు. కమలాపురం లోని బంగారు మైసమ్మ, మంగపేట లోని ఉమా చంద్రశేఖర ఆలయంలో అమ్మ వారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అమ్మ వారి వద్ద ఉన్న లడ్డుని పాడు కోవడానికి భక్తులు పోటీ పడ్డారు. కమలాపురం గ్రామంలో ఉన్న శ్రీ సితారామ చంద్ర స్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహం దగ్గర తొమ్మిది రోజులు పూజలందుకొన్న లడ్డు ప్రసాదం వేలం జరుగగా 42వేలకు వరంగల్ కు చెందిన కల్వకుంట్ల విక్రమ్ రావు దక్కించుకొన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 04



తన అభిమాన కార్యకర్త నూతనంగా గృహ నిర్మాణం చేసుకొని ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అభినందనలు తెలి పారు. నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో భాషాపాక మల్లేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరై వారి కుటుంబ సభ్యు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ,ప్రజ్ఞాపూర్ రామకృష్ణ,భాషపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బస్ పాయింట్ ను సందర్శించిన నూతన ఆర్టీసీ ఎం.డి. వై నాగిరెడ్డి

*అక్టోబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ శనివారం ఉప్పల్ బస్సు ఆపరేషన్ పాయింట్ సందర్శించారు. ఉప్పల్ క్రాస్ రోడ్ వద్ద గల వరంగల్ రీజియన్ ఆపరేషన్ పాయింట్ మరియు సిటీ ఆపరేషన్ పాయింట్స్ ని అన్నిటిని స్వయంగా సందర్శించి ప్రయాణికుల సౌకర్యార్థం వారు కూర్చోవడానికి చేయవలసిన ఏర్పాట్లు మరియు బస్సులు నిలపవలసిన స్థలం గురించి, బస్సుల పార్కింగ్ స్థలాలను పరిశీలించి వాటి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిశేఖర్



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్, వెంకన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్, శ్రీధర్ చీఎఫ్ మార్కెటింగ్ మేనేజర్ పాల్గొనగా, వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఆధ్వర్యంలో ఈ సందర్శన మరియు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.




## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత

హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

*అక్టోబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:హనుమకొండ గుడిబండల్ కి చెందిన హరికిషన్ ఈ సంవత్సరం జూన్ నెలలో ములుగు క్రాస్ రోడ్ లో తన లక్ష రూపాయల విలువ గల ఐ ఫోన్ 16 ప్రో మొబైల్ ని పోగొట్టుకున్నాడు, అతను సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా శనివారం అట్టి మొబైల్ ని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఐ టి కోర్ టీం రఘుపతి ట్రేస్ చేసి అతనికి అప్పగించడం జరిగినది.

## రాయపర్తి మండలంలో బాధిత కుటుంబాను పరామర్శించిన ఎమ్మెల్యే

*రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 4*

కొండూరులో మాజీ సర్పంచ్‌కు నివాళి – పాణ్యం నాయక్ తండలో దుర్ఘటన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఈరోజు రాయపర్తి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి, మృతుల కుటుంబాలను పరామర్శించారు.సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు విక్రమ్ రెడ్డి గారి తండ్రి, గ్రామ మాజీ సర్పంచ్ బీస్మా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామానికి చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.తరువాత ఎమ్మెల్యే గారు రాయపర్తి మండలంలోని పాణ్యం నాయక్ తండా గ్రామం వెళ్లి, అక్కడి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి మనిషి ప్రాణం అమూల్యం. కుటుంబ సభ్యులను కోల్పోవడం తీరని లోటు. ఈ కష్ట సమయంలో దేవుడు మీ అందరికీ ధైర్యం ఇవ్వాలి, అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన పాలక పార్టీలకు బుద్ధి చెప్పాలి

ఎం సి పి ఐ (యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి

*అక్టోబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన పాలక పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఎం సి పి ఐ (యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్వరించి ఆరు గ్యారెంటీ ల పేరుతో పేద ప్రజలను తీవ్ర అన్యాయానికి గురి చేశారు అని అన్నారు. ముఖ్యంగా రైతులను, కార్మికుల ఆదుకుంటామని చెప్పి, నట్టేట ముంచారని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కలగానే మిగిలిపోయిన విమర్శించారు. సకాలంలో ఎన్నికలు జరుపకపోవడం వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేస్తామని అన్నారు. ప్రజలు డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగకుండా సరైన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. బూర్జువా పాలక పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఎన్నికల్లో వాడుకోవడం సిగ్గుచేటును విమర్శించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి మీట్

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చర్చించేందుకు బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మండల పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేసారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. పంచాయతి, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఆరు హామీల అమలు పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు యాప సీతయ్య, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్న, సురేందర్, మోతీలాల్, సోము, మల్లయ్య, శ్రీశైలం, మల్లేష్, దేవేందర్, అనిల్, నాగయ్య పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన నిమజ్జన వేడుక

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా అమ్మవారి విగ్రహ నిమజ్జన వేడుక పట్టణంలో రెండో రోజు శనివారం కూడా కొనసాగింది. గూడూరుతో పాటు మండలంలోని మరో నాలుగు గ్రామాల్లో గత నెల 22 నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమాలకు ఈనెల 3నాటికి ముగింపు పలికి అదేరోజు రాత్రి దుర్గామాత విగ్రహాలను కొన్నింటిని నిర్వాహకులు గ్రామాల ప్రధాన వీధుల్లో ఊరేగించి పాకాలవాగులో నిమజ్జనం చేసారు. కాగా గూడూరులోని సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించిన అమ్మవారి విగ్రహానికి మాత్రం శనివారం నిమజ్జన వేడుక నిర్వహించారు. దుర్గామాత విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి కోలాటాలు, నృత్యాలతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి పట్టణ సమీపంలోని పాకాలవాగులో నిమజ్జనం చేసారు. ఈ వేడుకలో మందిర అర్చకులతో పాటు ఆలయ కమిటి ప్రతినిధులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



మండలంలో జెడ్పీటీసి, ఎంపిటిసి ఎన్నికల సక్రమ నిర్వహణకు రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని ఇంచార్జి ఎంపిడిఓ ఎ సత్యనారాయణ కోరారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఈ సందర్భంగా నాయకులకు వివరించారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనల గురించి తెలియజెప్పి నాయకుల నుండి తలెత్తిన సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎమ్మీఓ రవికుమార్, పలువురు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ గౌడ్ కి ఘన నివాళులు అర్పించిన అనంతుల రమేష్ గౌడ్

*అక్టోబర్ 4, హన్మకొండ టౌన్ :*



వరంగల్ జిల్లా ఏబీఎన్ సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హన్మకొండ బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజెఎఫ్)జాతీయ కౌన్సిల్ మెంబెర్ అనంతుల రమేష్ గౌడ్ కీ. శే. సుభాష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, కెంచ కుమారస్వామి, బుచ్చయ్య గౌడ్, సదానందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, మల్లేశం గౌడ్, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

అక్టోబర్ 4 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)కాజిపేట్ పట్టణంలో శనివారం గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం యువకుల భక్తిశ్రద్ధలతో ఘనంగా బండి.చందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వేడుకల్లో భాగంగా 47 డివిజన్ చింతల్ బస్తీ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లావద్ద ప్రత్యేక ప్రార్థ నిర్వహించారు.పట్టణంలో గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీదుల మీదుగా భారీర్యాలీ నిర్వహించారు.అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు,దువ్వా చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,షేక్.మహిముద్,మైనార్టీ యువ నాయక ులు,రహీం ,సంతు,పి.రమేష్,జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలసి ఎంపీటీసీ, జెడ్పి టి సి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిరక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు,ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సి న విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న




సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల డైరీలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షి ంచాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు పీపుల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలను మోసం చేసింది

### టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి

**ప్రబాత వార్త ఎల్కతుర్తి**



మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా మాట్లాడారు టిఆర్ఎస్ పార్టీ మహిళలకు బతుకమ్మ చీరలను అందించి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇందిరమ్మ చీరలు లాంటివి మహిళలకు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని మహిళల పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ నిరక్ష్య వైఖరి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.. మహిళలకు ఇంద్రమ్మ క్యాంటీన్లు పదిలక్షల రుణాలతో పేదరికం పోదని రైతులకు.రైతులకు కనీసం యూరియా ఇయ్యని ప్రభుత్వం సన్నలకు బొనస్ ఎలా ఇస్తారని అన్నారు.. రాబోయే రోజుల్లో టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని హుస్నాబాద్ నియోజక వర్గంలో సతీష్ బాబూ ఎమ్మెల్యే అవ్వడం ఖాయం అని ఈ సందర్భంగా అన్నారు..

## బిడ్డ కాదు కోడలు

### మామను తండ్రి ల సేవాచేస్తున్న కోడలు

**ప్రభాత వార్త ఎల్కత్తుర్తి**



మండల పరిధిలోని దామేరా గ్రామములో మామకు సేవా చేస్తూ స్నానం చెపిస్తున్న ఘటన చోటు చేసుకుంది ఈ ముచ్చట గ్రామస్థులకు అరుదుగా అనిపించినా నిజం అని గ్రామస్తులు తెలిపారు దా మేర గ్రామానికి చెందిన గొర్రె కొమురయ్య 85 ఇద్దరు కుమారులు ఉండగా ఇటీవలే.భార్య తో పాటు పెద్దకుమారుడు మృతి చెందగా పెద్ద కోడలు తన తల్లి గారింటి వద్దే ఉండగా కొమురయ్య చిన్న కుమారు నీ వద్దే ఉంటూ కోడలు మామకు సేవాలు చేస్తూ స్నానం చెపిస్తూ స్వంతకుమార్తే లాగా చుసుకోవడం అరుదుగా కనిపిస్తూ ఉంది కొన్ని కుటుంబాలు ఎన్ని ఆస్తులు ఉన్న డబ్బు ఉన్న కొడుకులు అన్నం పెట్టక అనాధ ఆశ్రయాల ను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి కొడుకులు కోడండ్లు పెడుతున్న ఇబ్బందులను పంచాయతీల ద్వారా మాట్లాడుకోవడం లాంటి సంఘటనలు కనిపిస్తున్నాయి కానీ కొన్ని కుటుంబాలు తల్లిదండ్రుల కు సేవాచేయడం అదృష్టంగా భావించవచ్చని కొన్ని కుటుంబాలు మీడియా ద్వారా వివరించారు...

## మృత్యు శకటాలుగా మూలమలుపులు

**గీసుకొండ అక్టోబర్ 4 ప్రభాతవార్త**



అస్తవ్యస్తంగా ప్రధాన రహదారులు ఆపై మూలమలుపుల వద్ద గుంతలు ఉండడంతో స్థానికులు ఈ రహదారి వెంట వెళ్లాలంటే ఆందోళనకు గురవుతున్న సంఘటన వరంగల్ జిల్లా గీసుకొండ మండలం నుండి మొగిలిచర్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మండల కేంద్రం నుండి పలు గ్రామాలకు రహదారులు పక్కాగా ఉండాలని సంకల్పంతో రోడ్లు నిర్మించిన సంగతి తెలిసిందే ఈ నేపథ్యంలో గీసుకొండ మండల కేంద్రం నుండి మొగిలిచర్ల గ్రామానికి వెళ్లేందుకు ప్రధాన రహదారి ఉండగా దీనిపై అడుగడుగునా గుంతల మయంగా ఏర్పడి అటు పాదాచారులు ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ రహదారిపై మూలమలుపుల విషయానికొస్తే ఆదమరిస్తే కథ కంచికే అనే విధంగా ప్రాణాలు సైతం పోగొట్టుకునే పరిస్థితి నెలకొంది. మరోపక్క ప్రమాదకరంగా మారిన మూలమలుపుల వద్ద సంబంధిత శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆ గుంతలలో నీరు నిల్వ ఉండి మురుగునీరుగా మారి దుర్గంధాన్ని విడుదలడంతో పాటు పాదాచారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే నాధుడు కరువైయ్యాడని సమీప గ్రామాల ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చడం తో పాటు పక్క రహదారి నిర్మించి ప్రయాణికులకు స్థానికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

## పోరాడే పార్టీని గెలిపించండి: సిపిఐ

**భీమదేవరపల్లి అక్టోబర్ 4 ప్రభాతవార్త:**




ప్రజా సమస్యలపై పోరాడే పార్టీని స్థానిక ఎన్నికల్లో గెలిపించండి జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శనివారం రోజున భీమదేవరపల్లి మండల సిపిఐ కార్యకర్తల సమావేశం ఆదరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే సిపిఐ పార్టీ అభ్యర్థులను ఆదరించి స్థానిక ఎలక్షన్లో గెలిపించాలని మండల ప్రజలను కోరారు. భూమికోసం ,భుక్తి కోసం,విముక్తి కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తు చేశారు. భూ సంస్కరణల ద్వారా భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్న పది లక్షల ఎకరాలను పేదలకు పంచింది త్యాగం చేసిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలని కొని ఆడారు. స్థానిక ఎలక్షన్లో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను అభ్యర్థులుగా ఆదరించి గెలుపుకు సహకరించాలని మండల ప్రజలను ఉద్దేశించి అన్నారు. స్నేహపూర్వకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ బలమున్న చోట సిపిఐ పార్టీ అభ్యర్థు లను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి కొంగల రామచందర్ రెడ్డి మండల పార్టీ కార్యదర్శి ఆదరి రమేష్ మార్పు కృష్ణారెడ్డి తిరుపతి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన కొయ్యడ వంశీ

**రఘునాథపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త :**



రఘునాథ పల్లి మండలంలోని వెల్దిగ్రామానికి చెందిన కొయ్యడ యాకస్వామి -పద్మ దంపతుల కుమారుడు కొయ్యడ వంశీ టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో కష్టపడి చదివి పరీక్ష రాయగా ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో విజయం సాధించి బిసి డెవలప్మెంట్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం వంశీ ఇప్పటికే సింగరేణి కాలరీస్‌లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. అయితే అప్పటికే వంశీ పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి, కష్టపడి చదివితే సాధించలేనిది లేదంటూ నేటి యువతకు స్ఫూర్తిదాయ కంగా నిలిచారు.

## పీయంశ్రీ పాఠశాలలో ఏటీఎల్ ప్రయోగశాల ప్రారంభం

**తరిగొప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

అటల్ టింకరింగ్ ల్యాబ్(టిఎల్ఎం) నేటి విద్యార్థుల్లో శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యంలను పెంపొదించడానికి ఎంతో దోహద పడుతుందని మండల విద్యాశాఖధికారి నెల్లుట్ల జానకి అన్నారు. శనివారం స్థానిక పిఎం శ్రీ ఉన్నత పాఠశాల(బాలుర)లో నూతన హంగులతో రూపొందించిన భౌతికశాస్త్రం ప్రయోగశాలను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదించడానికి ఇలాంటి



ప్రయోగశాలను ఏర్పాటు చేయడం అభినందనియమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారివేద మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రయోగశాలను ఉపయోగించుకొని వీలైనన్ని నూతన సాంకేతిక ప్రాజెక్టులను రూపొందించి వాటికి పేటెంట్ సాధించే దిశలో అడుగులు వేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలేపు విజయ, యేల నరేందర్, గాదె జోసెఫ్ బేబీ, యూసుఫ్, టి. పద్మ, ఆవుల అమర్నాథ్, కొయ్యడ శ్రీరాములు, అనిత, దొంతుల శ్రీనివాస్,కుమారస్వామి, గూడ నాగరాణి, తేజావత్ శ్రీనివాస్, మారోజు కవిత, మండెద్దుల రవి, పి.సుమలత, అనిత, సయ్యద్‌ఖాజా, గోపగోని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవయే " ముక్కెర " లక్ష్యం..

**- జడ్పీటీసీ బరిలో**

**ముక్కెర తిరుపతిరెడ్డి**

**బచ్చన్నపేట, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం జడ్పిటిసి రిజర్వేషన్ జనరల్ రావడంతో ఎంతోమంది నాయకులు పోటీపడుతున్న తరుణంలో తాజాగా మండలంలో సామాజిక సేవ నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి సామాజిక సేవయే లక్ష్యంగా రంగంలోకి దిగడంపై పలుపార్టీల్లో చక్కర్లు కొడుతుంది. బచ్చన్నపేట మండలంతో పాటు జనగామ నియోజకవర్గంలో ఆ నాయకుడిపేరు అంటూ తెలువని వ్యక్తి ఉండబోరు. జనగామ నియోజకవర్గంలో అన్ని మండలాల్లోనూ మొత్తంగా ప్రతీఇంటికి ఏదో ఒకరూపంలో సహాయం చేసిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నాడు జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ నుండి ఎమ్మెల్యే బరిలో కూడా టికెట్ ఆశించి టిఆర్ఎస్ పార్టీకి సపోర్ట్ ఇచ్చి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గెలిపించిన వ్యక్తిగా పేరొందారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం దబ్బగుంటపల్లి గ్రామం వాస్తవ్యుడు సామాజిక నేత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి, జనగామ నియోజకవర్గం ప్రజలతో ఎంతో మమేకంగా ఉంటు ప్రజలకు అనేక రకాలుగా సహాయాలు అందించి గొప్ప నాయకుడిగా జనగామ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసిన ఘనత ముక్కెర తిరుపతి రెడ్డికే దక్కుతుందన్నారు. అన్న వస్తున్నాడనే, సామెతకు ముక్కెర తిరుపతిరెడ్డి నిదర్శనం అని చెప్పవచ్చు. గతంతో బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి సైతం కృషిచేసిన పలువురు లీడర్లు గుర్తు చేసుకుంటారు. ప్రస్తుతం బచ్చన్నపేట మండలం జెడ్పిటిసి రిజర్వేషన్ జనరల్ రావడంతో సామాజిక నేత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డిని బచ్చన్నపేట మండలం ప్రజలు, అభిమానులు,



పలువురు లీడర్లు వెళ్ళి కలిసి జెడ్పిటిసి బరిలోఉండాలని కోరడంతో వారిమాట కాదనలేక జెడ్పిటిసిబరిలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటిచేయాలని అనుకునట్లు విశ్వసినీయ సమాచారం. బిఆర్ఎస్ పార్టిలో ముఖ్య నేతలతో ఉన్న పరిచయం, బిఆర్ఎస్‌పార్టి పెద్దలు ముక్కెర తిరుపతిరెడ్డికి గతంలో ఇచ్చిన మాటలు కుడా పలువురు నేతలతో తెలిపినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసంనాడు సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఆర్థికపరంగా తనకున్న పలుకుబడిపరంగా ఎనలేని కృషి చేశాడని నాడు రాజకీయాల్లో గెలుపొందిన సర్పంచులు ఎంపీటీసీలు మచ్చలేని నాయకుడని, తాను మళ్లీ రాజకీయాల్లోకి రావాలని కోరుతూ పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలు వెల్లడిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్

**కొడకండ్ల అక్టోబరు 4 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని ఏడునూతుల గ్రామంలో విద్యుదాఘాతంతో కాళ్ళు, చేతులు పనిచేయక ఐదేళ్లుగా మంచానికి పరిమితమై తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బ్రహ్మాచారి కుటుంబం గురించి తెలుసుకున్న ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అండగా నిలిచారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్నకుమార్ విషయం తెలిసిన వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకొని వారి కుటుంబానికి అండగా నిలిచి ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్‌ఆప్ గ్రూపుని వేదికగా చేసుకొని అందులో ఆ కుటుంబ పరిస్థితి గురించి వివరిస్తున్న వీడియోని పోస్ట్ చేయగా స్పందించిన గ్రూప్ సభ్యులు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ.51వేలు, 75కేజీలా బియ్యం, నిత్యవసర వస్తువులను జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏడునూతుల గ్రామానికి చెందిన జీలుకర కళమ్మ-యుగేందర్‌ల కుమారుడు కిరణ్ ప్రతీనెల బాధితుడికి కావాల్సిన మెడిసిన్స్ ఎంత ఖర్చు అయినా నెలనెల పంపిస్తాను అని మాట



ఇచ్చారన్నారు. బాధితుడి యొక్క చిన్న కుమార్తె చర్మ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న జనగామ మైనారిటీ అధ్యక్షులు షేక్ సద్దాం అమ్మాయికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులు భరిస్తాను అని మాట ఇచ్చారన్నారు. వాట్సప్‌గ్రూప్ ద్వారా అందించిన ఆర్థికసాయానికి సంబంధించిన నగదులోని కొంత మొత్తాన్ని శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఇద్దరి ఆడపిల్లల పేరు మీద 40వేలు పోస్టాఫీసు సుకన్యలో ఫిక్స్ డిపాజిట్ చేసి సుకన్య బుక్స్‌ని వారికి అందచేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.11వేలను మందుల కొరకు కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ కొడకండ్ల ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాట్స్‌ఆప్ గ్రూప్‌లో పోస్ట్ చేయగానే గంటల వ్యవదిలోనే స్పందించిన 50మంది సభ్యులను అభినందించారు. భవిష్యత్‌లో ఎవరికి ఆపద ఉన్నా ఇలాగే స్పందించి కొన్ని వేల కుటుంబాలకు అండగా నిలబడాలని దాతలను కోరారు. కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు, మసురం వెంకట్‌నారాయణ, ప్రభుత్వ ఉపాధ్యాయులు దోర్ణం ప్రభాకర్, వీరదాసు నవీన్, గుర్రంప్రభాకర్, రామవరం జిహెచ్ఎంఎస్ ఎడెల్లి మహేందర్, మోడల్ స్కూల్ పీడీ జెరూపోతుల సుధాకర్, మై రెడీమర్ స్కూల్ ఇంచార్జ్ నాగాలాండ్ సునేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం

**తరిగొప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం స్థానిక ఎన్నికల విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల ఆశావహుల పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతీఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం,తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, నాయకులు పద్మజా వెంకట్ రెడ్డి, జొన్నగోని



సుదర్శన్, నూకల కృష్ణ మూర్తి, చెన్నూరి సంజీవులు, తాల్లపెల్లి పోషయ్య, జుమ్లాల్ నాయక్, మండలం యూత్ అధ్యక్షులు మల్యాల సుధీర్, బత్తిని సురేందర్, ఏడేళ్ళి శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలను మోసంచేస్తున్న నకిలీ పోలీస్ అరెస్ట్

**జనగామ టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త :**



పోలీస్‌గా చెలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని జనగామ పోలీసులు శనివారం అరెస్ట్‌చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ సత్యనారాయణరెడ్డి యువకుడి అరెస్ట్ వివరాలు వివరించారు. జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌కు చెందిన కిరణ్ అనే యువకుడు గత నాలుగేళ్ళ క్రితం పోలీస్ వాహనానికి డ్రైవర్‌గా పనిచేసి మానివేశాడని, మూడేళ్ల క్రితం తన బంధువుల అమ్మాయిని ప్రేమించిన విషయంలో జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు కాగా జైలుకు కూడా వెళ్లాడన్నారు. ఆర్థిక ఇబ్బందులవల్ల తన బంధువైన కానిస్టేబుల్ కుమారస్వామి ఐడీ కార్డును అతడికి తెలియకుండా తీసుకుని ఆ కార్డుతో మోసాలు చేయడం ప్రారంభించారన్నారు. జనగామ చుట్టుపక్కనగల ప్రధాన రహదారులపై వాహనదారులకు పోలీసునని చెబుతూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల జనగామలో యువతిని గ్యాంగ్‌రేప్‌చేసిన కేసులో ఇద్దరు నిందితులను కాపాడుతామని చెబుతూ పట్టణానికి చెంది అన్వర్ అనే వ్యక్తినుంచి రూ.2.50లక్షలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాగా, ఈవిషయమై అన్వర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా, శనివారం నిందితుడు కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని నిందితుడి వద్దనుంచి ఒక మొబైల్‌ఫోన్, నకిలీ పోలీసు గుర్తింపుకార్డును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించి నట్లు సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. నిందితుడు కిరణ్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు బి.కరుణాకర్, ఎన్.సాగర్, బి.క్రిష్ణ, పి.చరణ్, ఇ.రాజేష్, ఎం.మధుసూదన్ లను వరంగల్ సీపీతోపాటు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్ అభినందించినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

**అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్4**

ఈనెల 4 నుండి 12 వరకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ స్లోగన్ లో భాగంగా శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్ ఆధ్వర్యంలో రిజర్వు మరియు సివిల్ పోలీసు అధికారులు వారి జీవితంలో ఎదుర్కొనే ఆందోళన నిరాశ మానసిక స్థితిగతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ పోలీసు అధికారులు వారి దైనందిన జీవితంలో ఎదుర్కొనే ఆందోళన నిరాశ మరియు ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ వంటి సమస్యల గురించి వివరించారు.అనంతరం సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అని ఇది సమాజానికి అవసరం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్ర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ సాతులూరు సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

పట్టణంలోని కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆరంభ కార్యక్రమానికి పట్టణంలోని గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు వేడుకలను ప్రారంభించారు. కంఠమహేశ్వర స్వామి ఆలయం, సంఘ కార్యాలయంలో లో దోర్నా పాక్ కట్టి ఆలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి చప్పుడు డిజె సాంగ్స్ మధ్య గ్రామ దేవత బొడ్రా వద్ద పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న శివాంజనేయ స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయం గడి మైసమ్మ సాయిబాబా లో పూజలు చేశారు అనంతరం పాకాల రోడ్డులో ఉన్న కనకదుర్గలో బోనాలతో గౌడులు తరలి వెళ్లి మొక్కులు చెల్లించారు. తర్వాత బోనంతో పోచమ్మ తల్లి ఆలయానికి వచ్చి పూజలు చేశారు



ముత్యాలమ్మ తల్లిని పెద్దమ్మ తల్లి ని సందర్శించి పూజలు చేశారు రాత్రి సురమాంబ దేవి కథ చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమోళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్ ,మాజీ అధ్యక్షులు ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమోళి గౌడ్, తాళ్ళ పెల్లి చంద్రమోళి గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు గౌడ్, గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, పుల్లూరి స్వామి గౌడ్ వల్లాల శ్రీహరి గౌడ్, వీరయ్య గౌడ్, వేముల రవి గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను,

# గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**ఖానాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఖానాపురంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంచుతూ నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల కాలంలో రైతులకు తెలంగాణ ప్రజానీకానికి బాకీ పడ్డ రూపాయలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖానాపురం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి మ్మ వెంకట నరసయ్య,మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల ఎన్నికల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గుగులోతు రామస్వామి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 420 హామీలతో ప్రజలను



నమ్మించి ప్రజల గద్దెనెక్కిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. 24 నెలల కాంగ్రెస్ పాలనలో హామీలు అమలు చేయకుండా ఒక్క హామీ అమలు చేయకుండా సబ్బండ వర్గాలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు యూరియా అందించాలని చేతగాని తనంలో ఉండడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బకాయి పట్టదని దీనిని నెరవేర్చి స్థానిక ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ స్థానిక ఎన్నికల్లో ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు క్లస్టర్ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం బాకీ ఉన్న డబ్బుల కోసం నిలదీయాలి

**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం స్తానిక ఎన్నికల్లో బాకీ ఉన్న డబ్బుల కోసం నిలదీయాలని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగిషెట్టి కొమురయ్య అన్నారు. మండంలోని చిన్న గురిజాల గ్రామంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని అధికారం లోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మెసం చేస్తుందని విమర్శించారు. కాబట్టి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో ఓడించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మండల ఎన్నికల కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను బాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి,మోటురీ రవి,బండారి రమేష్,భూక్యా వీరన్న,గురిజాల



గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న పెల్లి నర్శింగం,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ గడ్డం రాజు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,పుప్పాల బిమయ్య,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్,పోతు శంకర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్,బొల్లం భక్కయ్య,మాజీ ఉప సర్పంచ్ కంకణాల రాజు,మండల యూత్ సహాయ కార్యదర్శి పుట్ట అఖిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్,గ్రామ పార్టి కన్వీనర్ చిప్ప ప్రశాంత్,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ము రవి, మినుముల దేవేందర్, దూడల ప్రకాశ్, చిప్ప రాజు, యశోద నరసింగం, పిండి శ్రీను,బుర ప్రశాంత్, మినూముల బిక్షపతి, మినుమూల పాపయ్యా, మినుముల రాజయ్యా, దరాబోయిన రవి,చిప్ప లింగయ్యా, పుట్ట మధు,సమ్మెట రవి,సంద యాదగిరి, సంద సాంబయ్యా,మినుముల అశోక్,మినుముల అభిరామ్,వెంగలదాసు సదయ్యా,తడెం ఐలయ్యా,పుట్ట చిన్న బిక్షపతి,మినుముల లచ్చున్న,వెంగళదాసు రాజు,పోషాల మల్లయ్యా,పోశాల తిరుమలేశ్,రాయరాకుల కొమురయ్యా,బుర యాదగిరి,గడ్డం బాబు,గుళ్లపెల్లి శ్రీరాం మూర్తి,గుళ్ళపెల్లి రవి,గుల్లపెల్లి కుమార్,గుళ్లపెల్లి రమేష్,కంది మల్లయ్యా,మెరుగు ఎల్లయ్యా పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## వైభవోపేతంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**



పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రంగ రంగ వైభవంగా శ్రీదేవి శరనవరాత్రి మహోత్సవములు శనివారంతో ముగిశాయి. దేవాలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణమూర్తి, గర్రెపల్లి శ్రీనివాస్, మదనపల్లి ఉపేంద్ర ఆధ్వర్యంలో దుర్గామాత ఊరేగింపు కార్యక్రమం రంగరంగ వైభవంగా బ్యాండ్ మేళాలతో నృత్య ప్రదర్శనతో కోలాటా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్నిశింగిరికొండ మాధవ శంకర్, కొబ్బరికాయ కొట్టి ఊరేగింపులు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్బా రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా గోవర్ధన్, బ్రాహ్మణపల్లి సుమన్ శ్రీరాం కిరణ్, చకలం శ్రీకాంత్, మల్యాల ప్రవీణ్ మల్యాల రాజు మాదారం చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, పాలకుర్తి ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వాసవి మహిళా విభాగ్ మరి భక్తి పాల్గొన్నారు.

## సీఐకి అండగా పట్టణ ప్రముఖులు

**-జంతుబలిలో సీఐ ప్రమేయం లేదంటూ**

**ఆర్డీవో, ఏసీపీలకు వినతి పత్రాలు**

**నర్సంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త**

దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలో జంతుబలి విషయంలో పట్టణ సిఐ రఘుపతి రెడ్డికి పట్టణ ప్రముఖులు అండగా నిలిచారు. దసరా రోజే గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం జంతుబలిని నిషేదించిన విషయం తెలిసిందే. కానీ దసరా పండుగ నిర్వహించే స్థలంలో వారం క్రితం గడిమైసమ్మ విగ్రహం చేశారు. తిరుగు వారం రోజున దసరా పండుగ గాంధీ జయంతి ఒకటే రోజు కావడం సీఐ జంతుబలి చేయకూడదని చెప్పడం జరిగింది. కానీ స్థానిక అన్ని కుల సంఘ పెద్దలు పట్టణంలో పూర్వం నుండి ఆనవాయితీగా వస్తున్న ఆచారం, పట్టణ శ్రేయస్సు కొరకు గడిమైసమ్మ విగ్రహం, తిరుగువారం అయినందున పట్టణానికి అరిష్టం జరుగకూడదని జంతుబలి ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో సీఐకి ఎలాంటి సంబంధం లేదని, బందోబస్తు కోసమే అక్కడికి సీఐ వచ్చారన్నారు. ఒక వేళ సీఐ బందోబస్తు కోసం రాకుంటే తొక్కిసలాట జరిగి ఉండేదని అన్నారు. జంతుబలి అనేది గ్రామ పెద్దల కోరిక మేరకే జరిగిందని, స్థానిక ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ రవీందర్‌రెడ్డిలకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, పాలాయి రవికుమార్, బండి ప్రవీణ్, ఎర్ర యాకుబ్‌రెడ్డి, గుడిపూడి అరుణ, బండి రమేష్‌లతో పాటు పలు పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు



## కైలాపూర్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడిగా పెద్ద నరసయ్య

చిట్యాల, అక్టోబర్ 04 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు కుల సంఘాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా చింతల పెద్ద నరసయ్య, ప్రధానకార్యదర్శిగా చింతల చిన్న సదానందం, కోశాధికారిగా చింతల రజనీకాంత్ లను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంఘం పటిష్టత కోసం పారదర్శకంగా, వివక్షత లేకుండా తమ విధులను నిర్వర్తిస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ నిర్వాహకులు తెలిపారు. కమిటీ సభ్యులు ముదిగొండ నాగరాజు, చింతల రాజమౌళి, చింతల పెద్ద వీరయ్య, చింతల సుమన్, చింతల మహేందర్, చింతల రాజేందర్, బుద్ధారపు రవీందర్, పాశీ గంటి మహేందర్, బిక్షపతి, మార్కండేయ, తిరుపతి, సాంబయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలోని మాజీ సర్పంచ్ బిల్లా కంటి ఉమేందర్రావు, తల్లి బిళ్ళ కంటి సుగుణమ్మ (65) అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో బండెల సమ్మక్క (55) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బండెల స్నేహలత నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య,టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ సర్పంచులు కొలిపాక రాజయ్య, ఉ ద్దమారి మహేష్, ఒరుగంటి సధాకర్, టిఆర్ఎస్ మండల నాయకులు మారం లింగారెడ్డి, నాన్న వేణి కుమార్, రవీందర్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి రద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, రేపు అనగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి, సోమవారం ఐడిఓసి కార్యాలయానికి ఫిర్యాదులు ఇవ్వడానికి రావొద్దని ఆయన సూచించారు.

## నిరుపేదలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది

**సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్**

టేకుమట్ల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:



సంఘమిత్ర ట్రస్ట్ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదెలు ఇటీవల కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర ట్రస్ట్ వైస్ చైర్మన్ గుర్రపు రాజయ్య శుక్రవారం సాద ఓదెల కుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్టు తరపున రూ. 5000 ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అత్యవసర సమయాల్లో ఆర్థిక సహాయం అందించడానికి ముందుంటుందని అన్నారు. సంఘమిత్ర కళాశాల లెక్చరర్ జి. నరేందర్, తోట సాగర్, సాద జోగులు, చిలుక రమేష్, గోస్కుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా వేణుగోపాల్ రెడ్డి

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా ముత్యాల వేణుగోపాల్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి వైద్యాధికారిగా పనిచేస్తున్న సురేష్ విధుల్లో నిరక్ష్యం వహించడంతో జిల్లా ఉన్నతాధికారులు సురేష్ పై చర్యలు చేపట్టారు. వైద్యాధికారి సురేష్ ను మానాల పిహెచ్ సి కి బదిలీ చేయడంతో ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డిని చందుర్తికి బదిలీ చేయగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో సబ్ సెంటర్ పరిధిలో గర్భిణీలకు, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి ఆస్పత్రి సిబ్బంది స్వాగతం పలికారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బిజెపి మండల ఇన్చార్జి మల్లికార్జున్**

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు సత్తా చాటాలని చందుర్తి మండల బిజెపి పార్టీ ఇన్చార్జి రేగుల మల్లికార్జున్ అన్నారు, చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అధ్యక్షతన శనివారం చందుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,నరేంద్రమోడీ, కేంద్రం ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలలో తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ నాయకులు ముద్ర మల్లేశం, పెరిక గంగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.








## సాదా ఓదెలు కుటుంబానికి గ్రామ ప్రజల ఆర్థిక సాయం

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన. సాదా ఓదెలు (45) కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రూపాయలు 105117. ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా గ్రామ ప్రజలు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ ఎంపీపీ తోట గట్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, తోట మహేందర్, తోట సాగర్, అబ్బుంగుల రమేష్, కూచన రవీందర్, పుట్ట నరేష్, అంతనగిరి రమేష్, ముత్యాల రవీందర్, పెదో జ్జు రమణాచారి, దానవేణి ఐలయ్య, బండి కొమురయ్య, సాదా రఘు, చిలుక రమేష్, సాదా రమేష్, మధునయ్య, సుధాకర్, పెద్దోజ్ కార్తీక్, మూడేళ్ల శ్రీనివాస్, దానవేని ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులము రాజ్యాధికారం సాధించుకోవాలి

**బహుజన సమాజ పార్టీ**

**జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజనుల గురించి రాజ్యాంగంలో రాసిన ఫలాలు పొందాలంటే బహుజనుల రాజ్యాధికారం సాధించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బహుజన సమాజ పార్టీ నుండి అన్ని జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్,స్థానాలలో పోటీ చేస్తామని ఆయన అన్నారు. రిజర్వేషన్ల ప్రాతిపదన ప్రకారం ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీలకు సీట్లను కేటాయించి పోటీ చేస్తూ. అగ్రవర్ణాల రాజకీయ కుట్రలను పసికట్టి వారిని ప్రజల్లో ఎండగడతామని, రాజ్యాధికార ప్రాధాన్యత గురించి ఇంటింటికి తీసుకెళ్తా. రాష్ట్ర జనాభాలో 92 శాతం ఉన్న బహుజనులను రాజ్యాధికార పీఠం మీద కూర్చోబెట్టడమే లక్ష్యంగా బహుజన సమాజ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు.

## బదిలీపై వచ్చిన గని మేనేజర్ కు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా లోని కేటీకే 5 ఇంక్లైన్ కు గని ఏ ఎల్ పి గని నుండి ప్రమోషన్ మీద బదిలీపై వచ్చిన కొత్త మేనేజర్ మాచర్ల రమేష్ కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ తరపున ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ యు కుమారస్వామి, టి శ్రీనివాస్, ఈ శ్రీకాంత్ రెడ్డి, ఏ అఖిల్ కుమార్, ఏం సదయ్య, జి స్వామి, అశోక్ పి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్ధులనే గెలిపించండి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గంగారపు భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు. మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్ధులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయ్యడలో గోరంగా విఫలమాయిందని, రైతులు పంటలు పండించుకోవడానికి కావలసిన యూరియానుసకాలంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆదివాసీ ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారు సేద్యం చేసుకుంటున్నా భూములను ఆక్రమించుకుందని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా తిరిగి మరోసారి ప్రజలను మోసపుచ్చడానికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాకన్న,సూర్ణపాక రాంబాబు,పూనెం చిన్న లింగన్న,చింత కృష్ణ,రాంబాబు,స్వర్ణపాక రమేష్, సీమల చంద్రయ్య,మోకాళ్ళ సారయ్య, వాసం కన్నయ్య,లక్ష్మీ ్ర సూరా పాషా, బిక్షం,పాశం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కవ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడ ంలో పూర్తిగా విఫలమైందన్నారు.పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి ,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు.మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్ధిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి గుగులోత్ కిషన్ నాయక్**

మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త , అక్టోబర్ 04:



విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు . శనివారం అనంతారం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన వహించగా లో పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని అన్నారు.. పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారథ్యంలో ఈ కార్యక్రమం నాడు పనిచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానియించారు హెచ్ఎం గా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనిత గారికి రత్న కుమారి గారిని ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి ఈరోజు గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ సమాజానికి దిక్సూచి అని ఇది ఐక్యత ఈ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చిన్నతనంలో 5వ తరగతిలో చదువు చెప్పిన గురువులను గుర్తించి ఈరోజు అందరూ పిల్లలు కలిసి ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింధుజ కృష్ణవేణి యమునా కళ్యాణి సౌజన్య స్వప్న నాగమణి యమునా హేమలత రజిత రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ అనుష సురేష్ రమ్యశ్రీ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఆటపాటలతో విందు భోజనాలతో ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించి ఘనంగా నిర్వహించారు.

## శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలు

ఆశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్4

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట రాజీవ్ స్ట్రీట్ లో రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు నవరాత్రులు పూజలందుకొని ఊరేగింపుగా గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ భక్తుల నీరాజనాలు అందుకుని నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం ముందు భక్తులు అంగరంగ వైభవంగాభక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారుఅమ్మవారికి ఈ నవరాత్రుల సందర్భంగా అలంకరించిన చీరలను వేలం కార్యక్రమం నిర్వహించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త ,అక్టోబర్ 04.



స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందుశనివారం నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుండి పదహారేళ్ల వయసు వరకు అందరికీ టీకాలు సకాలంలో అందించాలని తెలిపినారు అలాగే వ్యాక్సిన్ లను కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్ చేయాలని సిస్టర్ లకు తెలియజేయడం జరిగినది వ్యాక్సిన్లు తగు మోతాదుల్లో ఇవ్వాలని ఇచ్చేటప్పుడు కరెక్టు పద్ధతిలో వేయాలని వేసిన తర్వాత ఒక అరగంట అబ్జర్వేషన్ చేసి మరల ఎప్పుడు రావాలో వ్యాక్సిన్ తారీకును తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరినారు అలాగే వ్యాక్సిన్ వేసిన వెంటనే తల్లిపాలను ఇవ్వకూడదని ఒక అరగంట తర్వాత ఇవ్వాలని కోరినారు వ్యాక్సిన్లు ఏఏ వ్యాధులకు వేస్తున్నాము ఆ విషయాలు తల్లిదండ్రులకు చెప్పాలి వ్యాక్సిన్ వేసిన దగ్గర చేయి వేసి రుద్దటం చేయొద్దని తల్లిదండ్రులకు చెప్పాలి జ్వరం కానీ వస్తే పారాసెటమాల్ సిరప్ త్రాగించాలని కోరినారుఈ వ్యాక్సిన్లు రిఫ్రిజిరేటర్ లో ఒక క్రమ పద్ధతిలో అమర్చాలని కోరినారు వ్యాక్సిన్లు పాడవకుండా వాటి వాటి స్థానాలలో భద్రపరచాలని కోరినారు వ్యాక్సిన్ తీసినప్పుడు ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని బల్ల మీద గాని పక్కకు కానీ పెట్టకూడదు వేడి తగిలినప్పుడు వ్యాక్సిన్ పాడవుతుంది కాబట్టి చల్లగా ఉండే ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని తెలిపినారు అన్ని వ్యాక్సిన్లు తప్పకుండా పిల్లలకు వేసి ప్రాణాంతక జబ్బుల నుండి కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం అరుణ నర్సింగ్ ఆఫీసర్ ముత్యాలమ్మ ట్రైని ఏఎన్ఎంలు ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్ని పార్టీలు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

**- ఎన్నికల ప్రక్రియలో ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు**

**- మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్04 :

అన్ని రకాల పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని,ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన ఉల్లంఘనలు చేసినా కఠిన చర్యలు ఉంటాయని,ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమలులోకి వచ్చిందని మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో స్వేఛ్ఛ,నిష్పక్షపాతం,శాంతియుతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా సరే ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తొలుత ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమన మార్గదరశకాలు అందజేశారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, తహాసీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎంఈవో స్వర్ణజ్యోతి, డీటీలు రాజేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మోర్చా అధ్యక్షుల నియామకం

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని మండలంలోని వివిధ కమిటీల మోర్చా అధ్యక్షుల నియామక



పత్రాలను బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం అందజేశారు. బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎలుక సదానందం, యువ మోర్చా మండల అధ్యక్షులుగా తోటపల్లి లక్ష్మణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా బో సేల్లి మోనిక, ఓ బి సి మోర్చా అధ్యక్షులుగా రేపాక శంకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కారెంగుల రాజశేఖర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా సేనవేన సునీల్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎండి చాంద్ పాషా లను నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల బిజెపి అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు మోర్చా కమిటీల అధ్యక్షులు ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం ఎక్లా స్పుర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం భూ మి పూజ నిర్వహిం చడం జరిగింది. ఇట్టి కార్యక్ర మానికి ఐఎన్టి యుసి జాతీయ కార్య దర్శి పెరవేనా లిం గయ్య యాదవ్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ ఎంపీ టీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదా నందం,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్ ,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మంథని మండల కోఆర్డినేటర్ పంచిక దేవేందర్, సీనియర్ నాయకులు బూడిద రంజిత్,మంథని కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో శనివారం వీరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకై కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెళ్లి రాజిరెడ్డి అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్‌లతో పాటు తదితరులున్నారు.

## సింగరేణి అధికారులతో ఆర్జీ I జిఎం సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిఎం డి.లలిత్ కుమార్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమంపై ఈ సమీక్షలో చర్చించారు. ఆర్జీ 1 కీలకమైన పనుల పురోగతి, ప్రస్తుత స్థితి, చేపట్టబోయే పనుల వివరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకమైన నివేదికతోపాటు పలువురి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం చంద్రశేఖర్, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, ఎల్.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, అధికారులు శివ నారాయణ, రాందాస్, వేణు, సాంబశివరావు, సిఎస్‌పి ఎస్ఇ ఫైడిశ్వర్, సర్వే అధికారి లక్ష్మి ్మ రాజు, క్రాంతి తదితరులున్నారు.

## భార్య హత్య కేసులో
# నిందుతుడు భర్త అరెస్టు

సిఐ సత్యనారాయణ

నెల్లికుదురు,అక్టోబర్ 4, ప్రభాతవార్త:



మండలంలోని ఆలేరు గ్రామంలో జరిగిన విషాద సంఘటన భర్త చేతిలో భార్య హత్యకు సంభందించిన కేసును పోలీసులు ఛేదించి,మృతురాలు భర్త నిందుతుడు చీకటి నరేష్‌ను అరెస్టు చేసినట్లు కేసముద్రం సిఐ సత్యనారాయణ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నిందితుడు చీకటి నరేష్ తన కొడుకు చీకటి విక్రమ్ చెడు తిరుగుల్లు తిరుగుతు న్నాడని, కుమారున్ని మద్దలిస్తున్న ప్రతిసారి తల్లి మృతురాలు చీకటి స్వప్న అడ్డువస్తుతుందని,శుక్రవారం గొడ్డలితో భార్యపై దాడిచేయగా తీవ్రగాయాలు కావడం వలన అక్కడిక్కడే మృతిచెందినట్లు,మృతురాలు సహోదరి మాచర్ల ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేసిన అనంతరం నిందితుడు నరేష్‌ను శనివారం మండల కేంద్రంలోని డిమార్టు వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేవేస్తాం

నరసింహులపేట సెప్టెంబర్4 ప్రభాత వార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ స్థానిక సంస్థలు ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డు సభ్యుల్లో బిజెపి జెండా ఎగిరివేయడం ఖాయమని ఆయన అన్నారు శనివారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారులకు వచ్చి ఇచ్చిన హామీలన్నింటిని విశ్వసించారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీ కార్యకర్తలు ఇంటింట ప్రచార నిర్వహించి బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా ఉండి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వెంకట్ రెడ్డి జిల్లా కౌన్సిలర్ నెంబర్ గండి రమేష్ కరుణాకర్ మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి సత్యనారాయణరెడ్డి యాకయ్య అంజి నితీష్ ప్రేమ్ కుమార్ కాలు నాయక్ వీరన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన మామిడి సంపత్ యాక్సిడెంట్‌తో మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను నీడ స్వచ్ఛంద సంస్థ ద్వారా తెలుసుకున్న న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్ తన కుమారుడు నిపుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా సంపత్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు రమేష్ గౌడ్, మేకల శ్రీకాంత్ యాదవ్ తదితరులున్నారు.




## ప్రజాసేవకై ఎంపిటిసి బరిలో ఉంటా

ఇనుగుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:



మండలంలో ఎంపీటీసీల ఆశావహులు అధిష్టానం వైపు క్యూ కడుతున్నారు కాగా మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఎంపీటీసీ బీసీ జనరల్ కు కేటాయించగా మండల ఓబీసీ అధ్యక్షులు మర్ద హరికృష్ణ శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ను కలిసి దరఖాస్తు అందించారు తను ఎంపిటిసి లో బరిలో ఉంటున్నానని పార్టీకి ప్రజలకు సేవ చేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పెద్దలకు విజ్ఞప్తి చేశారు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబురావు,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,తమ్మడపల్లి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు నిమజ్జనం

ఇనుగుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహా స్వామి ఆలయ సమీపంలో దుర్గామాతను ప్రతిష్టించగా శనివారం అమ్మవారి నిమజ్జనోత్సవం ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు కిషన్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సంవత్సరం ప్రత్యేకంగా కర్ణాటక ప్రాంతం నుండి కళాకారులను రప్పించి దుర్గామాత వేషధారణతో పాటు వివిధ ఆకృతుల వేషధారణలో చూపరులను ఆకర్షించాయి డీజే పాటలతో యువతీ యువకుల నృత్యాలతో చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం బేడి చెరువులో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న,పరుపాటి రాజేందర్ రెడ్డి, రఘు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా
## కలిసిన కాంట్రాక్టు కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలపడం పట్ల కృషి చేసిన ఎమ్మెల్యే వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారని, వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం

*కొత్తగూడ అక్టోబర్ 04 ప్రభాత వార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ను ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు సూచించారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఊహకందని హామీలను ప్రకటించి నేటికీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఆటో కార్మికులకు, రైతు కూలీలకు, వరి పంట బోనస్, రైతు భరోసా, మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే ఏ వర్గానికి కూడా హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుతో ఉద్యమాలు చేస్తామని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ బాకీ కార్డును చూపించి హామీల గురించి ప్రశ్నించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.వ్యవసాయానికి ఉపయోగ పడే యూరియాను అందించలేని ప్రభుత్వం రైతంగం ను ఎట్లా అభివృద్ధి లోకి తెస్తదని ఆరోపించారు.మండలం లోని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లో చైతన్యం పరచాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఓ డి సి ఎం ఎస్ మాజీ వైస్ చెర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్.అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్. మాజీ పి ఏ సి ఎస్ చెర్మన్ గుగులోతు రాములు. మాజీ ఎంపీటీసీ నానుబోతుల లింగన్న. వాసం వెంకన్న. భూపతి శ్యామాల.సినియర్ నాయకులు కాసార్ల సాంబయ్య. లూనావత్ జగన్. తేజవత్ మురళి నాయక్ తక్కళ్లపెల్లి రవీందర్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. అజ్మీర రవి. బి ఆర్ ఎస్ కే వి కొనకటి ప్రశాంత్. గ్రామపార్టీ అధ్యక్షులు సోలం శ్రావణ్. మాలోతు వీరన్న. కాడబోయిన యాకన్న. పిడబోయిన వీరస్వామి. ఉల్లెంగుల బాల కొమురయ్య.అవుల రమేష్. దయ్యాల నరేష్. బానోత్ రవీందర్. బానోత్ పుల్సింగ్.గజ్జి సాయి. పస్రాం ఎల్లయ్య.కుంసోతు వెంకన్న. బాలు నాయక్.తదితరులు పాలొగొన్నారు.






## తెలంగాణ స్థానిక ఎన్నికలు

**పోటీకి అనర్హులు వీరే!**

**ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరవెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్‌పోటీకి అనర్హుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీకి అనర్హులు**

*కొత్తగూడ అక్టోబర్ 04 ప్రభాత వార్త*

: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో ఎవరు నిలబడొచ్చు, ఎవరు నిలబడకూడదనే దానిపై ఈసీ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం, ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియను నవంబర్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల పరిశీలన నాటికి అభ్యర్థికి కనీసం 21 ఏళ్ల నిండి ఉండాలి. అంతేకాకుండా, వారు పోటీ చేస్తున్న వార్డు లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా నమోదై ఉండటం తప్పనిసరి. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.వీరంతా పోటీకి అనర్హులు : పలువురిని పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం జాబితా విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది పోటీ చేయడానికి వీల్లేదు. వీరితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు కూడా అనర్హులని స్పష్టం చేసింది. పార్లమెంటు లేదా అసెంబ్లీ చట్టాల ద్వారా ఏర్పడిన సంస్థల్లో పదవులు అనుభవిస్తున్న వారు కూడా ఎన్నికల బరిలో నిలబడరాదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేత

*కొత్తగూడ అక్టోబర్ 04 ప్రభాత వార్త :*

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం లబ్ధిదారులైన గుండంపల్లి కి చెందిన బిట్ల హరీష్ రూ. 25 వేలు కే లక్ష్మి రూ. 13 వేల చెక్కులను తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క సూచనల మేరకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందినట్లయితే దానికి సంబంధిత బిల్లులను ఎస్ ఎన్ సి ఎల్ సర్టిఫికెట్ లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ పాస్ ఫోటో రేషన్ కార్డ్ బిల్లులను దరఖాస్తు చేసుకున్నట్లయితే అట్టి బిల్లులను పరిశీలించి కొంతవరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులను అందజేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలని నిరుపేద వారికి ఇది ఒక వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తోట మాధవులు, మైద వెంకన్న , టి పద్మ , నీలం బిక్షపతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కల్వల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్

*కేసముద్రం అక్టోబర్ 4 ప్రభాతవార్త..*

కేసముద్రం మండలం కల్వల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్, ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్,కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామల రాజు,అడ్డూరి శ్రీకాంత్,అడ్డూరి నవీన్, కూన పవన్,దిలీప్ చారి, విక్రమ్,మురళి,అరవింద్,గణేష్,రాజశేఖర్, శ్రీకాంత్,శ్రీను,వేణు, శ్రీపాల్,నరేష్,అజయ్, సాత్విక్,వినయ్,ప్రవీణ్, మనోజ్,గగన్,మహేష్, మనీష్,సాయి,వినయ్, కౌశిక్,గణేష్,కార్తీక్, వెంకటరెడ్డి,వెంకటేష్, అఖిల్,శ్రీకాంత్,సందీప్, శ్రీధర్,రాజు,నరేష్,వర్షిత్,వెంకటేష్,ప్రణయ్, కోటిరెడ్డి,రాజేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడమే కాయం

*కొత్తగూడ అక్టోబర్ 04 ప్రభాత వార్త*



: స్థానిక ఎన్నికల్లో మండలంలో కాషాయ జండా ఎగరవేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు యాప సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పై భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మురళి అధ్యక్షతన నిర్వహించారు.యాప సీతయ్య మాట్లాడుతూ రాబోయే ఎంపిటీసి జెడ్పిటిసి ఎన్నికల్లో మండలంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీని కి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.సంక్షేమ ఫలాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా అట్టడుగు వర్గాలకు అందిస్తున్నటువంటి ఘనత నరేంద్ర మోడీ సర్కారుదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, జిల్లా నాయకులు తోటకూరి మధు, వాసం మునిందర్, గుగులోతూ స్వామి నాయక్, పొడిశెట్టి రవీందర్, బోడ నవీన్ నాయక్, పెనుక రామన్న, కొట్టె శ్రీనివాస్, రుప్లానాయక్, గాంగాపురం భిక్షపతి, సిరిపురం యాకయ్య, మామిడి యాకయ్య, వెంకటరెడ్డి, వాసం కొమ్మాలు, బుర్క సారంగపాణి, శరత్, దండు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెసా చట్టం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి

*గూడూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెసా చట్టం ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను అమలు చేయాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జెఏసి కన్వీనర్ బోడ రమేష్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఆయన శనివారం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేసారు. గిరిజన ప్రాంతాల్లో ఎంపిటిసి, జెడ్పీటీసి, జెడ్పీ చైర్మన్ స్థానాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలన్నారు. ఈ క్రమంలో ఎస్టీ కమీషన్ ద్వారా సిఇసికి, సిఎస్‌లకు అత్యవసర నోటీసులు జారీ చేయాలని విజ్ఞప్తి చేసారు. నూరు శాతం ఎస్టీ గ్రామాలలో ఒకటిరెండు కుటుంబాలు గిరిజనేతరులు ఉన్నా ఎస్టీలకు కాకుండా ఇతర కులాలకు సర్పంచ్ స్థానాలను కేటాయించారని అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి గిరిజనులకు అధికారం ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ మండలాల్లో పెసా, ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ రిజర్వేషన్ల కేటాయింపులో ఎస్టీలకు అన్యాయం చేసారని, ఎస్టీలను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని వినతిపత్రంలో ఆరోపించినట్లు రమేష్‌నాయక్ తెలిపారు. అతిపెద్ద గిరిజన జిల్లాగా ఉన్న మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ స్థానాన్ని జనరల్‌కు కేటాయించి ఎస్టీలపై అగ్ర కులాల ఆధిపత్యాన్ని ప్రదర్శించుకున్నారని, ఈ రిజర్వేషన్ల ప్రక్రియపై పునఃపరిశీలన జరిపించాలని కోరడం జరిగిందని తెలిపారు.

# పల్లెల్లో రాజకీయ సందడి..!

**- ఎన్నికల ఎత్తులు పై ఎత్తులపై చర్చలు**

**- ఆశావహుల్లో రెట్టింపు ఉత్సాహం**

**- ప్రారంభమైన విందులు.. భేటీలు..!!**

**- అభ్యర్థుల ఎంపికలో పార్టీలు బిజీ..బిజీ..**

**- బలమైన అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్థానిక ఎన్నికల సందడి గ్రామాలకు పాకింది. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుడితో మొదలుకొని జిల్లా పరిషత్, మండల పరిషత్ పీఠాల రిజర్వేషన్ ఖరారు కావడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దసరా పండగను పురస్కరించుకొని ప్రజలంతా గ్రామాలకు చేరుకున్నారు. సరిగ్గా ఇదే సమయంలో స్థానిక ఎన్నిక షెడ్యూల్ రావడంతో గ్రామాలలో రాజకీయ సందడి నెలకొంది. ఎవరిని కదిపినా రాజకీయ ఎత్తులు పైఎత్తుల గురించి చర్చించుకోవడం కనిపిస్తోంది. ఇకపోతే రిజర్వేషన్‌ను బట్టి పోటీ చేసేందుకు పలువురు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. పోటీదారులలో రెట్టింపు ఉత్సాహం కనిపిస్తోంది. చాలా గ్రామాలలో అప్పుడే విందులు, రాజకీయ భేటీలు ప్రారంభం అయ్యాయి. మరోవైపు రాజకీయ పార్టీలు రిజర్వేషన్ ఆధారంగా ఆయా స్థానాలకు అభ్యర్థుల ఎంపికకు కసరత్తును ప్రారంభించాయి.

**- గ్రామాల్లో రాజకీయ సందడి..:** జనగామ జిల్లాలోని 280గ్రామ పంచాయతీలు, 2534గ్రామ పంచాయతీ వార్డులు, 12మండల పరిషత్లు, 12జడ్పిటిసి స్థానాలు, 204ఎంపిటిసి స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ జారీ కావడంతో రాజకీయ సందడి ప్రారంభమైంది. జిల్లాలోని ఎన్నికలు మంది ఓటర్లు ఉన్నారు. అన్ని స్థానాలకు రిజర్వేషన్ ఖరారు కావడం, ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఎక్కడికక్కడ రాజకీయం వేడెక్కింది. రాజకీయ పక్షాలన్ని కూడా రంగంలోకి దిగాయి. రిజర్వేషను బట్టి అభ్యర్థుల ఎంపికకు కసరత్తును ప్రారంభించారు. మండలాల వారిగా ముఖ్యనేతలతో భేటీలను ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపికకు కమిటీలను వేస్తున్నారు. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఈలోపు అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నాయి. బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.

**- ఆశావహుల ప్రయత్నాలు..:** ప్రస్తుత గ్రామాలలో రాజకీయం హాట్‌గా మారిపోయింది. దసరా పండగను పురస్కరించుకొని ప్రజలంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. సరిగ్గా సరిగ్గా ఇలాంటి సమయంలోనే ఎన్నికల షెడ్యూల్ షెడ్యూల్ రావడంతో రాజకీయ సందడి ప్రారంభమైంది. రిజర్వేషను బట్టి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న పలువురు గ్రామ, మండల స్థాయి నేతలు ముఖ్యనేతలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కీలక నేతలకు విందులను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాలలో రాజకీయ భేటీలు ముమ్మరంగా సాగుతున్నాయి. పోటీలో ఎవరు ఉంటారు.. ప్రజలు ఎవరి పక్షాన ఉంటారు అనే చర్చలు జోరందుకున్నాయి. అన్ని పార్టీల నుంచి పోటీ చేసేందుకు ఆశావాహులు సిద్ధమ వుతున్నారు. రాజకీయ ఎత్తులు పైఎత్తులతో గ్రామాలలో నేతలు బిజీబిజీగా ఉన్నారు. గ్రామంలో పట్టును నిలుపు కునేందుకు రాజకీయ పార్టీల నేతలు తీవ్ర మంత నాలు కొనసాగిస్తున్నారు.

**- అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా యత్నాలు..:** స్థానిక ఎన్నికలలో మెజార్టీ సాధించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ అధిష్టానం ఆదేశాలు.. పార్టీ అగ్రనేతల సూచనలతో ఆపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ ఎన్నికలలో ఆశించిన ఫలితాలు రాకపోతే రాజకీయంగా ఎదురుదెబ్బ తప్పదని కాంగ్రెస్ భావిస్తోంది. ఎలాగైనా స్థానిక ఎన్నికలలో పైచేయి సాధిం చాలని పట్టుదలతో ముందుకు సాగుతోంది. ఇకపోతే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో ఉత్సాహం కనిపిస్తోంది. గ్రామాలలో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని. గులాబి శ్రేణులు అంచనా వేస్తున్నాయి. దీంతో ఆపార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు అధిక స్థానాలు సిద్ధమవుతున్నారు. అయితే ప్రస్తుత ఎన్నికలలో అధిక సాధించి ప్రజలలో తమ పట్టును నిరూపించుకోవాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో బిజెపి పరిస్థితి కొంత అయోమయంగా మారింది. రాజకీయాలతో పోటీ చేసేందుకు ఆశావాహులు ఆపార్టీలో గ్రూపు రాజకీయాల పెద్దగా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. పార్టీ నేతలను, శ్రేణులను స్థానిక ఎన్నికలకు సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పక్షాలు ప్రత్యేక భేటీలను ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేస్తున్నాయి.

## ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త :**



జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలకోసం ఏకశిల బీఈడి కాలేజ్, ఏబీవీ, జూనియర్ కాలేజీలను, అలాగే జనగామ మండలం సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్‌కేంద్రం కోసం స్థానిక గౌతమ్ మాడల్ స్కూల్‌ను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్‌లతో పాటు సంబంధిత అధికారులతో కలిసి శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్, స్ట్రాంగ్‌రూమ్‌లు ఉండాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద చేయాలిసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తూ, రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎంపీడీఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## జడ్పీటీసీ బీ-ఫాంకోసం కాంగ్రెస్‌లో ఆశావహుల పోటాపోటీ..!

**- పెద్దనేతలతో.. టచ్‌లో..**

**- పార్టీ కేడర్‌తోపాటు అధిష్టానం ఆశీస్సులకోసం ముందస్తు యత్నాలు**

**బచ్చన్నపేట, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీలో గల సీనియర్ నాయకులు జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి జడ్పిటిసి జనరల్ కావడంతో టికెట్‌కోసం ముందస్తు కసరత్తు కొనసాగిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున బరిలో నిలబడే నాయకులు పార్టీలో కేడర్ తో పాటు అధిష్టానం ఆశీస్సుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. జడ్పిటిసి టికెట్ ఆశావాహులు అధిష్టానం ఆదేశించిన సాల్వాపూర్ హరిబాబుగౌడ్ కు ఆశావాహులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు 15మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని సమాచారం. ముందస్తుగా పార్టీలో కొంతమంది సేవా కార్యక్రమాలకు చేసినవారు ముందంజలో ఉన్నప్పటికీ రిజర్వేషన్ కలిసి రానివారు నిరాశ చెందారు. రిజర్వేషన్ కలిసొచ్చిన ఆశావాహుల్లో టెన్షన్ పట్టుకుంది. కొందరు జనరల్ స్థానంలో అర్హులైన వ్యక్తులు దొరకకపోయినచో, బీసీలకు, ఎస్సీలకు, అవకాశం కనిపిస్తారనే ఆశలతో పోటీ పడుతున్నారు. జనరల్ సీట్‌లో అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే పోటీల్లో నిలబడుతామని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలిసి వచ్చిన జనరల్ స్థానంలో బీసీలకు ఎలా అవకాశమిస్తామని పలుపార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో అందిన సమాచారం మేరకు జనరల్ స్థానంలో జడ్పిటిసి టికెట్ కోసం వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, జిల్లెల్ల దయాకం రెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, నిడిగొండ శ్రీనివాస్, నల్లగొని బాలకిషన్ గౌడ్, పిన్నింటి బాపురెడ్డి కావ్య శ్రీరెడ్డి, మహిపాల్‌రెడ్డి, పర్వతం పద్మ, యాదగిరి, ఇజ్జగిరి రాములు, బండకింది హరిబాబు, జ్యోతి భాస్కర్, వంచ వెంకటరెడ్డి, గిద్దల రమేష్ , ఎండి.మసూద్, జయప్రకాశ్ రెడ్డి, చాడకొండ కర్ణాకర్ రెడ్డి లనుండి దరఖాస్తులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిబాబుకు అందజేసినట్లు సమాచారం.

## ప్రజల ముంగిట్లోకి న్యాయ సేవలు

**కంబాలపెల్లిలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం**

**అదనపు జూనియర్ సివిల జడ్జి, కృష్ణ తేజ్**

**మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త అక్టోబర్ 04.**



ప్రజల వద్దకే న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అవుతుందన్నరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కృష్ణ తేజ్ శనివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం చేశారు , ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆశయాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు కూడా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు గాను గ్రామాల్లో లీగల్ ఎయిడ్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు , ఈ క్రమంలోనే మహబూబాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కంబాలపల్లి గ్రామపంచాయతిలో లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారు ఏదేని విషయంలో తాము న్యాయాన్ని పొందలేనప్పుడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీనీ ఆశ్రయిస్తే ఎలాంటి ఖర్చులేకుండానే ప్రతివాదులకు నోటీసులు పంపించి తద్వారా న్యాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తామని, అదే విదంగా ఎవరైనా న్యాయవాదిని నియమించుకోలేని ఆర్థిక స్తోమత లేనప్పుడు సంస్థ వారే న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయాన్ని పొందడానికి సంస్థ అవకాశం కల్పిస్తుందని చెప్పడం జరిగింది. లీగల్ ఎయిడ్ క్లినికులు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే సరైనటువంటి న్యాయాన్ని పొందగలుగలిగే అవకాశం ఉంటుందని అందుకనే మారుమూల ప్రాంతాలకు కూడా న్యాయ సేవాధికార సంస్థ చొచ్చుకొని పోయి న్యాయ సేవలను అందుబాటులోకి తేవడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ప్రతి శనివారం లీగల్ ఎయిడ్ క్లినిక్ లో పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవచ్చని జడ్జి చెప్పారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ దీప్తి రెడ్డి, కంబాలపల్లి పంచాయతీ సెక్రెటరీ మయూరి, పారా లీగల్ వాలంటీర్స్ దొంతు శ్రావణ్ కుమార్, కొత్తపల్లి సిద్ధార్థ గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త :**

జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతీసోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించవలసిందిగా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.